# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 6 సంచిక -09 కృష్ణా/విజయవాడ సెప్టెంబర్ - 2025 పేజీలు - 36 రూ.20.00





ఉపాధ్యాయుల బోధనేతర, ఇతర సమస్యలపై కమీషనర్ & డైరక్టర్ వారికి ప్రాతినిధ్యం చేసిన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు



పాఠశాల విద్యాశాఖ కమీషనర్ & డైరక్టర్ వారికి ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యం చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి



సప్లిమెంటరీ బిల్లులు క్లయిమ్ చేసేందుకు అవసరమైన మేరకు సమయం పొడిగించాలని కోరుతూ డిటిఏ వారికి రాష్ట్ర నాయకత్వం ప్రాతినిధ్యం



10వ పరీక్షలు సమాంతరం మీడియంలు కొనసాగించాలని ఎస్‌సిఇఆర్‌టి డైరక్టర్ వారికి యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం ప్రాతినిధ్యం



పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రిన్సిపల్ సెక్రటరీ వారికి ప్రాతినిధ్యం



ఎస్‌టిఎఫ్‌ఐ 9వ జాతీయ మహాసభలలో నూతనంగా ఎన్నికైన జాతీయ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సి.ఎన్.భారతి, చావ రవి

# ఏపి యుటియఫ్ నుంచి ఎన్నికైన జాతీయ జనరల్ కౌన్సిల్ మెంబర్స్



ఎన్.వెంకటేశ్వర్లు



కె.ఎస్.ఎస్.ప్రసాద్



ఎన్.అరుణకుమారి



ఎ.ఎన్.కుసుమకుమారి



కె.శ్రీనివాసరావు



కె.సురేష్‌కుమార్



బి.లక్ష్మిరాజా



ఎస్.కిశోర్‌కుమార్



రెడ్డి మోహనరావు



బి.సుభాషిణి



వి.శ్రీలక్ష్మి



# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**సంపాదక వర్గం**

**కె.సురేష్ కుమార్**
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**
కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
సిహెచ్.శ్రీహరి
సిహెచ్.శ్రీనివాసరావు
జె.రామకృష్ణ


**ఈ సంచికలో...**


పద వికాసం - 04
విద్యారంగ సమస్యలపై యుటియఫ్ రణభేరి- 05
ప్రగతికి ప్రతిబంధకాలు (పుస్తక సమీక్ష) - 06
విజయవంతమైన ఎస్‌టిఎఫ్ఐ 9వ జాతీయ - 07
పిచ్చుక (చిన్న కథ) - 09
పిల్లలలో సామాజిక బాధ్యత పెంచడం ఎలా?- 10
సమస్యల వివరణకే పరిమితమైన .... - 11
మానవుడే మహానీయుడు - 15
ప్రశ్నోత్తరాలు - 16
ఉద్యమ వార్తలు - 17
ప్రభుత్వ ఉత్తర్వులు - 32



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా : | ₹ | 850-00 |
| 2 సం॥ చందా : | ₹ | 375-00 |
| సం॥ చందా : | ₹ | 200-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641

ఐక్యఉపాధ్యాయ



యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# భావ ప్రకటనకు సంకెళ్లు

పౌరుల భావ ప్రకటన స్వేచ్ఛను హరించి, రాజ్యాంగ ఉల్లంఘన చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ చర్యలను వేగవంతం చేశాయి. ఇటీవల భావ ప్రకటన మరియు పత్రిక స్వేచ్ఛ పట్ల ప్రభుత్వాల నిరంకుశ వైఖరి దీన్ని స్పష్టం చేస్తుంది.

కాశ్మీర్ కు సంబంధించిన 25 పుస్తకాలను జమ్మూ కాశ్మీర్ గృహ మంత్రిత్వ శాఖ నిషేధించడం, అక్కడి పుస్తకశాలలపై భీకర దాడులు జరిపి సదరు పుస్తకాలు జప్తు చేయడం వెనువెంటనే జరిగిపోయాయి. "ఈ సాహిత్యం చారిత్రక సత్యాలు వక్రీకరించే విధంగా, తీవ్రవాదాన్ని కీర్తించే విధంగా, వేర్పాటు వాదాన్ని ప్రోత్సహించే విధంగా" ఉన్నట్లు వాటిని నిషేధిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్ లో తెలియజేశారు. అయితే, ఈ పుస్తకాలు రాసిన వారెవరూ సాదాసీదా రచయితలు కాదు, ఉగ్రవాదులు అంతకన్నా కాదు. బుక్కర్ ప్రైజ్ విజేత అరుంధతీ రాయ్, ప్రముఖ చరిత్ర ఉపన్యాసకులు ఏ.జి.నూరాని వంటి విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, న్యాయం, చట్టాన్ని అవపోసన పట్టిన అధ్యయనశీలురు, పత్రికారంగంలో, పుస్తక ప్రచురణల్లో పట్టున్న పరిశోధకులు. నిషేధించబడిన పుస్తకాల్లో అనేకం ఒకప్పటి బిజెపి, ఎన్.డి.ఏ. నాయకులు ఆవిష్కరించినవి, ప్రశంసించినవీ ఉండటం గమనార్హం. తమ రచనల్లో వీసమెత్తయినా నిషేధార్హమైనవి లేనేలేవని, సదరు రచయితలు సవాలు విసురుతున్నారు. అయినా అసలు "సత్యం" బయటపడుతుందేమోననే భయంతో ఇది రాజ్యం చేస్తున్న భావ ప్రకటన స్వేచ్ఛాహరణం. ఈ నిషేధాలను నిరసిస్తూ సమైక్యమై పోరాడాలి.

మరో సంఘటన.... ది వైర్ వ్యవస్థాపక సంపాదకులు సిద్ధార్థ వరదరాజన్, దాని కొరకు ప్రత్యేక ఇంటర్వ్యూలు చేసే సీనియర్ జర్నలిస్ట్ కరణ్ థాపర్‌లను దేశద్రోహం కేసు నమోదు చేసి అస్సాం పోలీసులు అరెస్టు చేయడం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)ఏలో పొందుపరచబడిన భావ ప్రకటన స్వేచ్ఛకు ముప్పు కలిగించే భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్)లోని సెక్షన్ 152...పత్రికల గొంతు నులమడానికి ఆయుధంగా ఉపయోగపడుతుందని అసోం పోలీసుల చర్య వల్ల అర్థమవుతుంది. దేశద్రోహం చట్టం కింద సమన్లు జారీ చేయబడిన సదరు "జర్నలిస్టులపై ఎటువంటి ప్రతికూల మోసపూరిత చర్యలకు పాల్పడవద్దని" భారత అత్యున్నత న్యాయస్థానం ఆదేశించినప్పటికీ వాటిని ఉల్లంఘిస్తూ అస్సాం రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడింది. భారతదేశంలోని మీడియానే లక్ష్యంగా చేసుకోవడానికి బి.ఎన్.ఎస్ సెక్షన్ 152 ఒక ఆయుధంగా మారిందని స్పష్టం అవుతుంది.

పత్రిక సంపాదకీయాలు, వార్తలు, విశ్లేషణలపై రాజ్యాంగ యంత్రం దేశద్రోహం కేసు నమోదు చేయడం అంటే చట్టాన్ని ఉల్లంఘించడమే కాదు, ప్రాథమిక హక్కులను కాలరాయడమే. దేశద్రోహం చట్టాన్ని రద్దు చేయాలని స్వయంగా సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ బి.ఎన్.ఎస్ సెక్షన్ 152 ననుసరించి కేసు నమోదు చేయడం అంటే పత్రిక స్వేచ్ఛ ప్రాణం తీయడమే. ది టెలిగ్రాఫ్ పత్రిక తన సంపాదకీయంలో రాసినట్లు "ఏ దేశంలోనైతే విలేకరులు వ్రాసే వార్తలు, చేసే విమర్శలు దేశద్రోహం చట్టం కింద నేరంగా పరిగణించబడతాయో ఆ దేశంలో పత్రికా స్వాతంత్ర్యం గురించి తీవ్రమైన ఆందోళన చెందాల్సి ఉంటుంది". కనుక, మన భావ ప్రకటన స్వేచ్ఛను, అందులో దాగున్న పత్రికా స్వేచ్ఛను కాపాడుకునేందుకు మనం అంతా ఐక్యంగా స్వేచ్ఛగా భావ ప్రకటన చేయాల్సి ఉంది...పోరాడవలసి ఉంది.

PRINTED AND PUBLISHED BY KANDALA SATYA SUBRAHMANYA PRASAD, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : K SURESH KUMAR

# పద వికాసం



## ఆధారాలు

– యం.జోగిరాజు

**అడ్డం**

1. ఒక రకం పద్యం
3. పినరయి విజయన్ ఏ రాష్ట్ర సి.ఎం
8. చిరంజీవిని ఇలా కూడా అంటారు
9. అవసరం
10. వయోజనులకు ఉండే హక్కు
13. పశ్చిమం
14. రైతు
16. ధర్భకు మరోపేరు
17. పెరుగుగారె
18. గ్రేట్ వాల్ కల్గిన దేశం
22. బొమ్మ
23. సేవింగ్స్ తెలుగు లో

**నిలువు**

2. బేసి కాదు
4. యుద్ధం
5 జార్ఖండ్ రాజధాని
6. కవిత్రయంలో రెండో వారు
7. కొరత
11. సుమారుగా పదకొండు మైళ్లకు సమానం
12. ఒత్తిడి, రాపిడి
15. ఇరవై యేడు నక్షత్రాలలో చివరిది
16. దాపట
19. పెళ్లిళ్లలో మంత్రం.......చరామి
20. ఎక్కువ
21. మెంతుల రుచి

....(సమాధానాలు వచ్చే సంచికలో..)

## గత ఆగష్టు నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 గో | పి | 2 మూ | ర్తి | ■ | 3 సి | 4 నా | రె | ■ |
| వా | ■ | | ■ | 5 ఇం | ■ | ణె | ■ | 6 ఆం |
| ■ | 7 మా | ■ | 8 సు | ధ | ■ | ము | ■ | ధ్ర |
| 9 న | య | నం | ■ | 10 న | టి | ■ | ■ | కే |
| గ | ■ | ■ | 11 పా | ము | ■ | 12 పు | ల | స |
| 13 దు | శ్శ | ల | ■ | ■ | 14 రా | త్రి | ■ | రి |
| ■ | ■ | ■ | 15 వా | ■ | ■ | 16 క | ధ | ■ |
| 17 ద్రా | ప | 18 దీ | ము | ర్మ | ■ | ■ | ■ | 19 కో |
| ■ | ■ | పం | ■ | ■ | 20 క | ర్ణా | ట | క |

## పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదవికాసం 2025 సెప్టెంబర్ 20లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

## పద వికాసం మే నెల విజేతలు

1. **ఎస్.కె.ఏ.కె.జిలానీ,** హనుమంతునిపాడు, ప్రకాశం జిల్లా
2. **కర్రా వరప్రసాద్,** గన్నవరం, ఎన్.టి.ఆర్.జిల్లా
3. **ఎన్.భారతి,** పెనుగంచిప్రోలు, ఎన్.టి.ఆర్. జిల్లా
4. **షేక్ షావలి,** విడవలూరు, నెల్లూరు జిల్లా

విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయ బడుతుంది.

## కైండ్‌నెస్‌వాల్

**ఏలూరు :** ఇంట్లో వాడకుండా ఉన్న బట్టలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బొమ్మలు ఓ పక్కన పడి ఉంటే వాటిని వేరే వారు వినియోగించుకునే అవకాశాన్ని, మనకు కావాల్సిన వస్తువులను ఉచితంగా తీసుకునే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పోలీస్ పెట్రోల్ బంక్‌లో కైండ్‌నెస్‌వాల్ పేరుతో ఒక ప్రత్యేక అల్మారాను ఏర్పాటు చేశారు.

ఈ అల్మారా ప్రత్యేకత ఏమిటంటే ఉపయోగం లేని, వినియోగంలో లేని వస్తువులు, బట్టలు, బొమ్మలు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఇతర ఏ వస్తువులు అయినా అల్మారాలో పెట్టవచ్చు. అంతేగాక అప్పటికే ఈ అల్మారాలో ఏవైనా వస్తువులు పెట్టి ఉంటే అవి మనకు అవసరమైతే వాటిని ఉచితంగా తీసుకెళ్లి వినియోగించు కోవచ్చు. ఇది ఈ కైండ్‌నెస్‌వాల్ ప్రత్యేకత.




కొద్దికాలం క్రిందట ఎస్పి ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి సంయుక్తంగా టేక్ ఏ బుక్ – గివ్ ఏ బుక్ పేరుతో పుస్తకాల మార్పిడి విధానానికి శ్రీకారం చుట్టారు. కాగా, ఇప్పుడు కొత్తగా ఇలా బట్టలు, బొమ్మలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మార్పిడి విధానానికి శ్రీకారం చుట్టారు.

ఎప్పుడో తాతల, తండ్రుల కాలంలో ఈ వస్తువు మార్పిడి విధానం కొనసాగేది. ప్రస్తుతం ఈ ప్రక్రియకు ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభిస్తుంది. కొందరు బాలలు ఈ అల్మారాలో ఉన్న బట్టలను ఉచితంగా తీసుకెళ్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వారు ఎస్పికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# విద్యారంగ సమస్యలపై యుటియఫ్ రణభేరి

## 2025 సెప్టెంబర్ 15 నుండి 19 వరకు




రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్క రించక పోగా, బోధనేతర కార్యక్ర మాల పరంపరతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయడాన్ని నిరశిస్తూ 2025 సెప్టెంబర్ 15 నుండి ఉద్యమబాట పట్టాలని యుటియఫ్ నిర్ణయించింది.

గత 4 ఏళ్ల కాలంలో జిఓ 117, 3,4,5 తరగతుల విలీనంతో బాటు అనేక యాప్‌లు, బోధనేతర కార్యక్రమాల ద్వారా ఉపాధ్యా యులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం అందరికీ విదితమే. ఉద్యమించిన వారిపై కేసుల నమోదుతో ఉద్యమాలను అణిచివేసే ప్రయత్నం గత ప్రభుత్వం చేసింది.

జిఓ 117 రద్దు చేస్తామని, విద్యారంగ సంస్కరణల్లో మంచి మార్పులు తెస్తామని, ఉపాధ్యాయులు విద్యా బోధనపై దృష్టి పెట్టి స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఆచరణలో గత ప్రభుత్వం బాటలోనే పయనిస్తోంది. అంతేకాదు, గత ప్రభుత్వం కంటే వేగంగా జాతీయ నూతన విద్యా విధానానికి అనుగుణంగా విద్యా రంగంలో సంస్కరణలు అమలు చేస్తోంది.

జిఓ 117 రద్దుచేసి, దాని స్థానంలో తీసుకువచ్చిన జిఓ 20 వల్ల పాఠశాల విద్యారంగంలో పెద్ద ప్రయోజనమేమీ కలుగలేదు. తరగతికొక ఉపాధ్యాయుడు పేరుతో 9600 మోడల్ ప్రైమరీ పాఠశా లలు నెలకొల్పినా 1,2 ఉపాధ్యాయులతోనే నెట్టుకొస్తున్న మోడల్ ప్రైమరీ స్కూల్సు వందల సంఖ్యలో ఉన్నాయి. ముఖ్యంగా ఉన్నత పాఠశాలల పరిస్థితి మరింత దారుణంగా దిగజారింది. నిన్న మొన్నటి వరకు ఒక్కొక్క సబ్జెక్టుకు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది సబ్జెక్టు టీచర్లు పనిచేయగా, విద్యాశాఖ అమలు చేసిన ఉత్తర్వుల వల్ల సబ్జెక్టు భారమంతా ఒకరిద్దరు టీచర్లే మోయాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. 7500మంది సబ్జెక్టు టీచర్లు సర్‌ప్లస్‌గా మారి ప్రైమరీ స్కూలు హెడ్మాష్టర్లుగాను, క్లస్టరు టీచర్లుగాను గడపాల్సిన పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. బదిలీ పొందిన వందలాది ఉపాధ్యాయులు ఇప్పటికీ రిలీవింగ్‌కు నోచుకోలేదు.

విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే 'యోగాంధ్ర' పేరుతో వారం రోజులపాటు, 'మెగా పేరెంట్ టీచర్స్' మీటింగ్ నిర్వహణ పేరుతో వారం రోజులు, అప్‌లోడింగ్ పేరుతో మరో వారం రోజులు ప్రభుత్వమే బోధనకు ఆటంకం కలిగించింది. ప్రవేటు పాఠశాలలు ఒక్కటీ 'మెగా పేరెంట్ టీచర్స్' మీటింగ్ పట్టించుకున్న దాఖలా లేదు.

పైగా ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు అర్జెంటుగా బోధనలో శిక్షణ ఇవ్వాలనే అంశం గుర్తుకు వచ్చింది. గత రెండేళ్లుగా నిర్వహిస్తున్న లీడర్‌షిప్ డెవలప్‌మెంట్, ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతులనే మరో 3 వారాల పాటు నిర్వహించారు. ఇలా వరుసగా ఉపాధ్యాయులను రెండు నెలలపాటు బోధనకు దూరం చేస్తూ ఎన్ రోల్‌మెంట్ డ్రైవ్‌కు పిలుపు ఇచ్చారు. ఇదే సమయంలో 'తల్లికి వందనం' పేరుతో ప్రభుత్వ, ప్రవేటు బడుల్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.13000ల చొప్పున జమ చేసారు. ఒక ప్రక్క బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయులు నిండా ముంచి, ప్రవేటు బడిలో చేరినా తల్లికి వందనం పేరుతో ప్రభుత్వం డబ్బులు ఇస్తూ ఉంటే తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో తమ బిడ్డలను చేర్చాలనే ఆలోచన కలుగుతుందా?

తాజాగా 'విద్యాశక్తి కార్యక్రమం', 'పరీక్షా పత్రాల మూల్యాంకనం' పేరుతో ఉపాధ్యాయులపై విద్యాశాఖ భారం మోపింది. విద్యాశక్తి ద్వారా విద్యార్థులందరికీ నాలుగు అక్షరాలు చెప్పాలనే స్థానంలో కార్యక్రమం జరిగినట్లుగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే కార్యక్రమంగా మార్చేసారు. ఇక పరీక్షల మూల్యాంకనం ఉపాధ్యాయులకే పరీక్షగా మారింది. విద్యార్థి వ్రాసిన జవాబులకంటే ఉపాధ్యాయుడు వ్రాయ వలసిన అనాలిసిస్‌నే ఎక్కువగా ఉండడం, పైగా ప్రతీ విద్యార్థి జవాబు పత్రానికి అనాలిసిస్ చేయవలసి రావడం ఉపాధ్యాయులకు గుదిబండగా మారింది. ఉపాధ్యాయులు ఇలా బోధనేతర కార్యక్ర మాలతో బోధనకు దూరమైతే ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లి దండ్రులకు నమ్మకమెలా కలుగుతుంది?

ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య మూడు లక్షలకుపైగా తగ్గిపోయింది. దీనికి బాధ్యత ఉపాధ్యాయుల దేనని, విద్యార్థులు పాఠశాల విడిచిపోతుంటే అడ్డుకోవడం లేదని అధికారులు ఉపాధ్యాయులపై నెపం వేస్తున్నారు.

బోధనేతర కార్యక్రమాల భారం గురించి అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినా తమ చర్యలను సమర్ధించుకుంటున్నారే తప్ప ఉపా ధ్యాయుల ఇబ్బందులను గమనించే పరిస్థితిలో లేరు. అంతేకాదు 2 నెలలపాటు ఉపాధ్యాయులకు జీతాలు రాకపోయినా పట్టించు కున్నది లేదు. పైగా పి4 పథకాన్ని ఉపాధ్యాయుల నెత్తిన రుద్దేందుకు సిద్ధమయ్యారు. టీచర్లు తీవ్రంగా వ్యతిరేకించడంతో వెనక్కు తగ్గారు.

బోధనేతర కార్యక్రమాలను కూడా ఇదే తరహాలో వ్యతిరేకించ కుంటే భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలతో ఉపాధ్యాయులను ఒత్తిడి చేసే ప్రమాదముంది. అందుకే ఉపాధ్యాయులపై రుద్దుతున్న బోధ నేతర కార్యక్రమాలను ఆపకుంటే భవిష్యత్‌లో ఇచ్చే కార్యక్రమాలను **'బాయ్‌కాట్'** చేయాలంటూ ఉద్యమించాలని **ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్** నిర్ణయించింది.

సెప్టెంబరు 15 నుండి 19వరకు ఆర్థిక, బోధనేతర కార్యక్రమాలపై **'రణభేరి'** మ్రోగించాలని నిర్ణయించింది. దీనికోసం 5 ప్రాంతాలలో **'బైక్ యాత్ర'**లు చేపట్టి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని నిర్ణయించింది. ప్రభుత్వం దిగి రాకుంటే బోధనేతర కార్యక్రమాలన్నిటినీ **'బాయ్‌కాట్'** చేసేందుకు వెనుకాడబోమని ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేయాలన్నది **'రణభేరి'** సంకల్పం. యుటియఫ్ చేపట్టిన ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వడంతో బాటు ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కలసి రావాలి.




ఎం.జోగిరాజు
కృష్ణా జిల్లా

**ఫెలిక్స్ గ్రీన్ ప్రముఖ అమెరికన్ జర్నలిస్ట్, రచయిత, సినీ నిర్మాత. చైనా, వియత్నాంలపై ఆయన వ్రాసిన పుస్తకాలు, తీసిన చిత్రాలు అపార ప్రజాదరణ పొందాయి.**

పాశ్చాత్య నాగరికతలో హింస అనివార్యభాగంగా ఎందుకు వుంటూ వచ్చింది? అభివృద్ధి చెందిన దేశాలు ప్రపంచవ్యాప్తంగా గల ప్రజల బాధలకు ఎందుకు కారణం అవుతున్నాయి? లాంటి ప్రశ్నలు రచయితను ఉక్కిరిబిక్కిరి చేశాయి. జవాబుల కొరకు ఆయన విస్తృతంగా అధ్యయనం చేశారు. ఆయనకు లభించిన జవాబు అందుకు కారణభూతం 'సామ్రాజ్యవాదం'.

సామ్రాజ్యవాద లక్షణాలు ఏమిటి? సామ్రాజ్యవాదం ఎలా మొదలయింది? ఎలా పనిచేస్తున్నది? దానికి అంత బలాన్ని సమకూర్చేది ఏమిటి? దాని బలహీనతలు ఎక్కడ వున్నాయి? దానితో మనకు గల సంబంధం ఏమిటి? దానిని వ్యతిరేకించకపోతే మనిషిలో, సమాజంలో వున్న మంచిని, అభివృద్ధిని ఏవిధంగా ధ్వంసం చేస్తుంది? లాంటి ప్రశ్నలకు విస్తృత అధ్యయనం ద్వారా లభించిన జవాబులను రచయిత గ్రంథస్థం చేశాడు. ఆ పుస్తకం పేరు 'ది ఎనిమీ'లోని ఒక అధ్యాయానికి అనువాదమే ఈ " ప్రగతికి ప్రతిబంధకాలు" పుస్తకం.

దీనిలో ప్రేమ, దయ, సానుభూతి, 'ప్రజలకొరకు, ప్రజలచేత, ప్రజలయొక్క ప్రభుత్వం' - లాంటి సున్నితమైన పదజాలం ప్రజల ఆలోచనా విధానంపై బలమైన ముద్రవేసి, వారి ఆలోచనలను నియంత్రణ చేసి యధాతథస్థితి కాపాడేందుకు ఏవిధంగా ప్రయత్నిస్తున్నదో వివరించబడింది. ఇంతకంటే మంచి సమాజం నిర్మించుకోవాలంటే ఆ ప్రభావం నుండి బయటపడవలసిన ఆవశ్యకత ఈ పుస్తకం ద్వారా నొక్కి చెప్పబడింది.

తెలుగులో కొమ్మారెడ్డి కేశవరెడ్డి గారు అనువాదం చేసిన ఈ పుస్తకం 1996లో తొలి ముద్రణకు నోచుకున్నది. కొమ్మారెడ్డి కేశవరెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ మూల స్థంబాలలో ఒకరు. దాదాపు ఒక దశాబ్దకాలం పాటు ఐక్య ఉపాధ్యాయ మాస పత్రిక సంపాదకులుగా పనిచేసిన విషయం పాఠకులకు ఎరుక.

శ్రామిక ప్రజానీకాన్ని ఉద్యమాలదిశగా తీసుకురావడానికి ప్రయత్నించే ఉద్యమకారులు కేవలం ప్రజల సమస్యలపైన మాత్రమే దృష్టి సారిస్తే చాలదు. ఆ ప్రజల ఆలోచనల్ని తమ అదుపులో ఉంచుకోగలుగుతున్న ఆధిపత్య వర్గాల వ్యూహాలను కూడా వారు అవగతం చేసుకోవాలి. వాటిని తిప్పికొట్టే ప్రతి వ్యూహాన్నీ చేపట్టాలి. ఆ క్రమంలో ఈ చిన్న పుస్తకం ఎంతగానో ఉపయుక్తం అంటూ మాజీ ఎమ్మెల్సీ శ్రీ ఎం.వి.యస్.శర్మ గారి ముందుమాటతో మొదలవుతుందీ పుస్తకం.

ప్రగతికి ప్రతి బంధకాలుగా రచయిత ఐదు అంశాలు చెప్పదలుచుకున్నారు. అవి ....

1) అదుపు చేయబడుతున్న ఆలోచనా విధానం. 2) మతం. 3) హింస - అహింస. 4) ప్రజాస్వామ్యం. 5)వర్గ సమాజం పుట్టుక, చావు.

మతాన్ని, మత విశ్వాసాలను,అడ్డుపెట్టుకొని పాలకులు ప్రజలను భ్రమలలో మునిగేలాచేసి అభివృద్ధి, సమ సమాజం వేపు అడుగులు వెయ్యకుండా వారి వారి నియంతృత్వ విధానాలను గుట్టు చప్పుడు కాకుండా ఎలా అమలుచేయవచ్చో ఈ భాగంలో రచయిత తన అభిప్రాయాలను విస్పష్టంగా రాయడం జరిగింది.

హింస-అహింస భాగంలో పలురకాలైన హింసలను చదువరులకు రచయిత తెలియచేస్తారు.

శాంతి కాముకులము అని చెప్పుకుని తిరిగే పలు దేశాలలో జరిగిన ఆకలి చావులు కూడా హింస క్రిందికే వస్తాయని రచయిత అభిప్రాయం తో ఏకీభవించకుండా ఉండలేము.

నాలుగో అంశం ప్రజాస్వామ్యం కూడా పెట్టుబడి దారీ విధానం లోని నకిలీ ప్రజాస్వామ్యంగా తయారై అసలు సిసలు ప్రజాస్వామ్యం పై గల విశ్వాసంతో సమాజాన్ని పునర్నిర్మించేదుకు అవరోధంగా తయారైంది అంటారు రచయిత.

చివరి అంశం వర్గ సమాజం పుట్టుక, చావులో ఆదిమ మానవుడి కాలం నుండి నిప్పు, చక్రం,వ్యవసాయం, యంత్రం, నుండి నవీన యుగం వరకు అభివృద్ధి చెందుతూ వస్తున్న మానవ సమాజం గురించి,చెప్తుంది.

ధనిక పేదల వ్యత్యాసం గల వర్గ సమాజం అంతం కావటంతో కొత్త శకం ప్రారంభం అవుతుంది అంటూ అప్పుడు మానవ నాగరిక చరిత్ర తిరిగి ప్రారంభం అవుతుంది అంటూ ఆశావాద దృక్పధంతో ముగుస్తుంది ఈ పుస్తకం.




# విజయవంతమైన
# ఎస్‌టిఎఫ్ఐ 9వ జాతీయ మహాసభలు

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.టి.ఎఫ్.ఐ.) రజతోత్సవాలు మరియు 9వ అఖిల భారత త్రైవార్షిక మహాసభలు ఆగస్టు 8-10 తేదీలలో కోల్‌కతాలోని మహాజాతి సదన్‌లో "సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యను రక్షించండి" మరియు "ప్రజాస్వామ్యం కోసం రాజ్యాంగాన్ని రక్షించండి" నినాదాలతో విజయవంతంగా జరిగింది. ఎస్.టి.ఎఫ్.ఐ. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సిఎన్ భారతి, చావ రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఏబిటిఏ మరియు ఏబిపిటిఏ ఆతిథ్యం ఇచ్చిన ఈ మహాసభలో 14 రాష్ట్రాల నుండి 25 అనుబంధ సంఘాల పక్షాన 497 మంది ప్రతినిధులు, 62 మంది పరిశీలకులు, మరియు ఎస్.టి. ఎఫ్.ఐ. పూర్వ అధ్యక్షుడు అభిజిత్ ముఖర్జీ, పూర్వ ప్రధాన కార్యదర్శి కె రాజేంద్రన్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి 74 మందితో కూడిన ప్రతినిధి వర్గం ఈ మహాసభల్లో పాల్గొంది.




**ఎస్‌టిఎఫ్ఐ జాతీయ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా**
**సి.ఎన్.భారతి, చావ రవి**

### ప్రారంభ సమావేశం & విద్యా సదస్సు

ఆగస్టు 8న ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో మహాసభ ప్రారంభమైంది. కామ్రేడ్ సి.ఎన్.భారతి జాతీయ జెండాను, కామ్రేడ్ కె.సి.హరికృష్ణన్ ఎస్‌టిఎఫ్ఐ జెండాను ఎగుర వేశారు. భారతి అధ్యక్షత వహించిన ప్రారంభ సమావేశంలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, రవీంద్రభారతి యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొ. పబిత్ర సర్కార్, ప్రొఫెసర్ శ్యామల్ చక్రవర్తి (కలకత్తా విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ సిద్ధార్థ దత్తా (జాదవ్ పూర్ విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ డా.అబ్దుల్ కఫీ (జాదవ్ పూర్ విశ్వవిద్యాలయం), వరల్డ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎఫ్ఐఎస్ఇ) ప్రధాన కార్యదర్శి అమియ కుమార్ మొహంతి, కా.రాజేంద్రన్ (మాజీ ఎస్‌టిఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి), మరియు కా. అభిజిత్ ముఖర్జీ (మాజీ ఎస్‌టిఎఫ్ఐ అధ్యక్షుడు) తదితరులు ప్రభుత్వ విద్య, రాజ్యాంగం మరియు ప్రజాస్వామ్య రక్షణపై విజ్ఞానదాయక ప్రసంగాలు చేశారు. మధ్యాహ్నం "ఎన్ఇపి-2020 ప్రభావం - ప్రభుత్వ విద్యను రక్షించండి" అనే సదస్సులో కామ్రేడ్ చావ రవి తీర్మానాన్ని సమర్పించగా, ప్రొ॥ నందని ముఖర్జీ (జాదవ్పూర్ విశ్వ విద్యాలయం) మరియు ప్రొఫెసర్ దేవసీస్ సర్కార్ (ప్రిన్సిపల్, చందర్నగోర్ కాలేజ్) కీలక సమాచారంతో స్ఫూర్తి దాయకంగా ప్రసంగించారు.

### సంస్థాగత చర్చలు & సదస్సులు

సాయంత్రం 5:30 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభమైంది, కామ్రేడ్స్ కె.సి.హరికృష్ణన్, డి.సుధీష్, ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్.మైల్, మహావీర్ సింగ్ సిహాగ్, మోహన్‌దాస్ పండిత్, మరియు కె.బదరున్నిసాలు అధ్యక్షవర్గం (ప్రిసీడియం)గా వ్యవహరించారు. సమావేశం వివిధ కమిటీలను ఆమోదించింది. కా॥ కె.సి.హరికృష్ణన్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం కామ్రేడ్ సి.ఎన్.భారతి గత మూడేళ్ళ కార్యకలాపాల నివేదికను, కామ్రేడ్ ప్రకాష్ సి.మొహంతి మూడేళ్ళ ఆర్థిక నివేదికను సమర్పించారు. కామ్రేడ్

కె.ఎస్.ఎస్. ప్రసాద్ నిబంధనావళికి సవరణలను ప్రతిపాదించారు. కాII భారతి డిమాండ్స్ చార్టర్‌ను ప్రవేశపెట్టారు.

రెండవ రోజు, ఎస్‌టిఎఫ్‌ఐ 25 అనుబంధ సంఘాల నుండి 39 మంది ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. కార్యదర్శి నివేదిక, భవిష్యత్ కర్తవ్యాలతో బాటు ఆ,యా రాష్ట్రాల విద్యారంగం పరిస్థితులు, వారి సంఘ కార్యకలాపాలు గురించి చర్చించారు. మహిళలు, బాలికల సమస్యలపై రెండవ రోజు ఉదయం జరిగిన సదస్సులో కామ్రేడ్ బదరున్నీసా మహిళలు, బాలికల సమస్యలపై తీర్మానం ప్రతిపాదించగా, కామ్రేడ్ మాలినీ భట్టాచార్య (మాజీ రాజ్యసభ సభ్యులు) స్పూర్తిదాయక ప్రసంగం చేశారు. సాయంత్రం **"రాజ్యాంగం మరియు మత సామరస్యం"** అనే అంశంపై జరిగిన సదస్సులో కామ్రేడ్ సుకుమార్ పైన్ తీర్మానం ప్రతిపాదించగా కామ్రేడ్ బికాష్ రంజన్ భట్టాచార్య (ఎంపీ) ఆకట్టుకునే ప్రసంగం చేశారు.

### చర్చలలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు :

కార్యదర్శి నివేదిక, కర్తవ్యాలపై జరిగిన చర్చలలో ఆంధ్రప్రదేశ్ నుండి ముగ్గురు ప్రతినిధులు పాల్గొన్నారు.



తొలుత యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్ చర్చల్లో పాల్గొంటూ గడిచిన 3 సంII ల కాలంలో యుటియఫ్ సిపిఎస్ రద్దు, పాఠశాల విద్య పరిరక్షణకు చేసిన అవిశ్రాంత పోరాటాలు, దానివల్ల వచ్చిన ఫలితాలు వివరించారు.



యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్. కుసుమకుమారి ఎన్ఇపి-2020 అమలు సాకుతో కేంద్రం అనుసరిస్తున్న మతోన్మాద ధోరణులను ఉపాధ్యాయులలో ఎండగట్టడానికి చేపడుతున్న కార్య క్రమాలు, మహిళా ఉద్యమం రిపోర్టు వివరించారు.



యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస రావు మూడేళ్ళ కాలంలో ఎస్‌టిఎఫ్‌ఐ చేపట్టిన పిలుపులు, కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో అమలు చేసిన తీరు, భవిష్యత్ కర్తవ్యాలు, కార్యదర్శి నివేదికపై చర్చించారు.

### కలకత్తాలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం :

మూడవ రోజు(ఆగస్టు 10) ఉదయం సభా ప్రాంగణంలో ఎపి యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. మన రాష్ట్ర డెలిగేట్లతో బాటు కలకత్తా టూర్ వచ్చిన చిత్తూరు, తిరుపతి జిల్లాల ఉపాధ్యాయులు, ఎస్‌టిఎఫ్‌ఐ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.సి. హరికృష్ణన్, సి.ఎన్.భారతి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ రవి, ఎ.వెంకట్‌లతో బాటు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం డెలిగేట్లందరికీ యుటియఫ్ రాష్ట్ర కమిటీ తరపున స్వీట్లు పంచారు.

### నూతన కమిటీ ఎన్నిక :

మూడవ రోజు జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశంలో మహాసభ వివిధ సామాజిక అంశాలపై 15 తీర్మానాలను, విద్యారంగానికి సంబంధించిన 21 డిమాండ్లను ఆమోదించింది. అనంతరం కౌన్సిల్ ఎస్‌టిఎఫ్‌ఐ నూతన ఆఫీసు బేరర్స్ కమిటీ (సెక్రటేరియట్)ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

### కొత్తగా ఎన్నికైన సెక్రటేరియట్ సభ్యులు

**అధ్యక్షుడు:** కాII సి.ఎన్.భారతి (సెంటర్, హర్యానా)

**జనరల్ సెక్రటరీ:** కాII చావ రవి (టిఎస్‌యుటియఫ్, తెలంగాణ)

**జాయింట్ జనరల్ సెక్రటరీ:** కాII సుకుమార్ పైన్ (ఏబిటిఏ, పశ్చిమ బెంగాల్)

**ట్రెజరర్:** కాII టికెఏ షఫీ (కెఎస్‌టిఏ, కేరళ)

**ఉపాధ్యక్షులు:**

కాII ఎన్.వెంకటేశ్వర్లు (ఏపియుటియఫ్, ఆంధ్రప్రదేశ్)

కాII ప్రకాష్ చంద్ర మొహంతి (ఎఎల్ఓఎస్‌టిఏ, ఒడిశా)

కాII ధ్రుబ శేఖర్ మండల్ (ఏబిపిటిఏ, పశ్చిమ బెంగాల్)

కాII మహావీర్ సింగ్ సిహాగ్ (ఆర్ఎస్ఎస్ (ఎస్), రాజస్థాన్)

కాII ఎస్. మైల్ (టిఎన్‌పిటిఎఫ్, తమిళనాడు)

కాII కె.ఎస్.ఎస్. ప్రసాద్ (ఏపియుటియఫ్, ఆంధ్రప్రదేశ్)

కాII నాగేందర్ సింగ్ (బిఆర్‌పిఎస్ఎస్ (గోపుగుట్), బిహార్)

కాII ప్రభుసింగ్ (హెచ్‌బిఏఎస్, హర్యానా)

కాII కె.బదరున్నిసా (సెంటర్, కేరళ)

**కార్యదర్శులు:**

కాII ఎన్.అరుణకుమారి (ఏపియుటియఫ్, ఆంధ్రప్రదేశ్)

కాII అర్చన బిశ్వాస్ (ఏబిపిటిఏ, పశ్చిమ బెంగాల్)

కాII డి.సుధీష్ (కెఎస్‌టిఏ, కేరళ)

కాII సుదీప్త గుప్తా (ఏబిటిఏ, పశ్చిమ బెంగాల్)

కాII సురీందర్ కంబోజ్ (జిటియు (వి), పంజాబ్)

కాII ఎ.మాయవన్ (టిఎన్‌హెచ్‌హెచ్ఎస్ఎస్‌జిటిఏ, తమిళనాడు)

కాII చారులత మహాపాత్ర (ఏయుపిటిఎఫ్, ఒడిశా)

కాII ఓంప్రకాష్ పాండే (సెంటర్, పశ్చిమ బెంగాల్)

ఖాళీ (ఒఎస్ఎస్‌టిఏ, ఒడిశా ఒఎస్ఎస్‌టిఏ ద్వారా ఖరారు చేయబడుతుంది)

**ప్రత్యేక ఆహ్వానితుడు:** కా.ఆశిష్ చౌధరి (టిజిటిఏ (హెచ్‌బి రోడ్), త్రిపుర)

### ఆంధ్రప్రదేశ్ నుండి ...

ఎస్‌టిఎఫ్‌ఐ నూతన ఆఫీస్ బేరర్ల కమిటీలో ఆంధ్రప్రదేశ్ నుండి ముగ్గురికి స్థానం లభించింది. ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ ఉపాధ్యక్షులుగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు,

ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, జాతీయ కార్యదర్శిగా రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి ఎన్నికయ్యారు. ఎస్‌టిఎఫ్ఐ కార్యవర్గ సభ్యురాలుగా రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్. కుసుమకుమారి ఎన్నికయ్యారు.

జనరల్ కౌన్సిల్ సభ్యులుగా మన రాష్ట్రం నుండి 11మంది సభ్యులు ఎన్నికయ్యారు.

**జనరల్ కౌన్సిల్ సభ్యులు :**

(1) ఎన్.వెంకటేశ్వర్లు (2) కె.ఎస్.ఎస్.ప్రసాద్ (3) ఎన్.అరుణ కుమారి (4) ఎ.ఎన్.కుసుమకుమారి (5) కె.శ్రీనివాసరావు (6) కె.సురేష్‌కుమార్ (7) ఆర్.మోహనరావు (8) బి.లక్ష్మిరాజా (9) ఎస్.కిషోర్‌కుమార్ (10) బి.సుభాషిణి (11) వి.శ్రీలక్ష్మి

### బహిరంగ సభ

ఆగస్టు 10 మధ్యాహ్నం రాణీ రాష్మణి రోడ్‌లో 4,000 మంది ఉపాధ్యాయులతో బహిరంగ సభ నిర్వహించారు. కా సిఎన్ భారతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కామ్రేడ్ మొహమ్మద్ సలీం (మాజీ ఎంపీ) ప్రధాన వక్తగా ప్రసంగించారు. ఎస్‌టిఎఫ్ఐ నూతన ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చావ రవి మహాసభ తీర్మానాలు మరియు భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ఎస్ఎఫ్ఐ జనరల్ సెక్రటరీ శ్రీజన్ భట్టాచార్య, ఏబిటిఏ జనరల్ సెక్రటరీ సుకుమార్ పైన్, ఏబిపిటిఏ జనరల్ సెక్రటరీ ధ్రువ శేఖర్ మండల్ తదితరులు ప్రసంగించారు.

### సాంస్కృతిక కార్యక్రమాలు

ఆంధ్రప్రదేశ్ నుండి పి.గోపీనాథ్, బి.పార్వతీశం, ఎస్. సుబ్రహ్మణ్యం, ఎ.విజయకుమార్‌లతో కూడిన సాంస్కృతిక బృందం వివిధ భాషలలో పాడి అందరినీ అలరించింది. ముఖ్యంగా బి.పార్వతీశం బెంగాల్, తెలంగాణ, తమిళనాడు నుండి పాల్గొన్న కళాకారులతో కలసి ఉత్సాహంగా పాల్గొనడాన్ని అందరూ అభినందించారు.

### భవిష్యత్ కార్యాచరణ

సెప్టెంబర్ నుండి డిసెంబర్ 2025 వరకు ప్రధాన డిమాండ్లను ముందుకు తీసుకెళ్లడానికి మూడు దశల దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని ఎస్‌టిఎఫ్ఐ ఆమోదించింది.

**సెప్టెంబర్:** బ్లాక్-స్థాయి ప్రచార క్యాంపైన్ మరియు సమావేశాలు

**అక్టోబర్:** జిల్లా-స్థాయి ర్యాలీలు మరియు సదస్సులు

**అక్టోబర్/నవంబర్:** రాష్ట్ర-స్థాయి సదస్సులు మరియు ధర్నాలు

**నవంబర్/డిసెంబర్:** శీతాకాల సమావేశాల సందర్భంగా పార్లమెంట్‌కు మార్చ్.

పై క్యాంపైన్లను, ఆందోళనా కార్యక్రమాలను అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలని మహాసభ పిలుపునిచ్చింది.

(చిన్న కథ)

# పిచ్చుక



ఎం.జోగిరాజు
కృష్ణా జిల్లా

అది గుంటూరునగరం, శ్యామలనగర్ పార్కు, సాయంత్రం 5 గంటలు కావొస్తోంది, అనిల్ వాళ్ళ నాన్న ప్రకాశరావుని నడిపించుకొని పార్కులో కాసేపు సమయం గడిపేందుకు వచ్చాడు.

ప్రకాశరావు గతంలో పరుపులు కుట్టే వృత్తి, సైకిల్ మీద ఊరంతా తిరుగుతూ దూది పరుపులు బాగు చేసి కొత్త పరుపులు కుట్టి జీవనం సాగించాడు. అనిల్ అతనికి ఒక్కగానొక్క కొడుకు. తను పడ్డ కష్టాలు తన కొడుకు పడకూడదని బాగా చదివించాడు.

ప్రస్తుతం అనిల్ కార్పొరేషన్లో వెటర్నరీ డాక్టర్‌గా పనిచేస్తున్నాడు.

ఈ మధ్య తన తండ్రికి కాస్త సుస్తీ చేయటంతో కొద్ది రోజులు ఆసుపత్రిలో ఉంచి చికిత్స చేయించాడు. వైద్యుల సలహా మేరకు సాయంత్రం వేళల్లో కాసేపు పార్కు లోకి తీసుకొచ్చేవాడు.

అలా ఒకనాడు తండ్రిని ఒక సిమెంట్ బల్ల మీద కూర్చోబెట్టి తన సెల్ ఓపెన్ చేసి ఆ మాయా లోకం లోకి వెళ్ళిపోయాడు.

ఇంతలో ఒక చిన్న పిచ్చుక వచ్చి అక్కడ ఉన్న గడ్డి మీద వాలింది, తన ఆహారం వెతికి తింటూ అటూ ఇటూ తిరుగుతోంది. తండ్రి వెంటనే అనిల్‌ని అదేంటి అని అడిగాడు. సెల్ ఫోన్ లోకంలో నుంచి బయటికొచ్చి తల పైకెత్తి అదేంటో తెలియదా ఈ ముసలా యానికి అనుకుంటూ "పిచ్చుక" అన్నాడు నిదానంగా.

మళ్ళీ తన లోకంలోకి వెళ్ళిపోయాడు కొడుకు.

రెండు నిముషాలు అయ్యిందో లేదో మళ్ళీ తండ్రి కొడుకుని అదేంటి అని మళ్ళీ అడిగాడు.

చాదస్తం పెరిగిపోతుంది ఈ ముసలోడికి అనుకుంటూ ఈసారి కొంచెం స్వరం పెంచి "పిచ్చుక" అని అన్నాడు.

ఈసారి మరో రెండు నిముషాలు కూడా కాకుండానే తండ్రి అరే అదేంటి అన్నాడు మళ్ళీ కొడుకుతో ఈసారి కోపం తో అది పిచ్చుక పిచ్చుక ఎన్ని సార్లు చెప్పాలి మీకు ఎందుకు నన్ను విసిగిస్తారు నాన్నా అని గట్టిగా అరిచాడు అనిల్.

ఈసారి అడిగితె మాత్రం ఈయనకి ఇక గట్టిగా పెద్ద డోస్ ఇచ్చేయాలి ఇక మిమ్మల్ని ఈ పార్కుకు తీసుకురాను నా బుర్ర తినేస్తున్నారు అనెయ్యాలి అని ప్రిపేర్ అయిపోయాడు అనిల్.

కానీ ఈసారి రెండు నిముషాలు దాటినా తండ్రి నుంచి ఏ ప్రశ్న రాకపోయేసరికి ఫోన్ లోకం నుండి తలెత్తి తండ్రి వేపు చూసాడు

తండ్రి తీరని దుఃఖం తో తడిసిన కళ్ళ తో తలవంచుకుని బాధపడటం చూసి, నాన్నా ఏమైంది అని అడిగాడు అనిల్.

తండ్రి కంట కన్నీళ్లు ధారగా రావటం గమనించాడు, ఏమైంది నాన్నా అని మళ్ళీ అడిగాడు.

దానికి తండ్రి పాతికేళ్ళ క్రితం నువ్వు పసి పిల్లోడివి, నిన్ను ప్రతిరోజూ ఈ పార్కుకు తీసుకొచ్చేవాడిని, నిన్ను నా వొళ్ళో కూర్చోబెట్టుకునేవాడిని.

అపుడు నీకు నడవటం, మాట్లాడడం, కూడా సరిగ్గా రావు. అప్పుడు నిన్ను నా పక్కన కూర్చోబెడితే ఊరుకునేవాడివి కాదు. అప్పుడు కూడా ఇలానే పిచ్చుకలు వచ్చేవి, నువ్వు వాటిని చూసి ఎంతో ఆనందించేవాడివి, నువ్వు అదేంటి అని ఒకరోజు 23 సార్లు అడిగావు, అది పిచ్చుక నాన్నా అని నువ్వు అడిగిన ప్రతిసారి చెప్పాను, విసుక్కోకుండా, పైగా అపుడే నువ్వు మాటలు కొద్ది కొద్దిగా నేర్చుకుంటున్నావేమో, నీ మాటలు ముద్దొచ్చేవి, అందుకే నువ్వు అదేంటి అని అడిగిన ప్రతి సారీ అంటే 23 సార్లు నిన్ను ముద్దు పెట్టుకున్నాను, కానీ నువ్వు ఇప్పుడు రెండు మూడు సార్లు అడిగినందుకే నన్ను విసుకుంటున్నావు అని నాన్న అనేసరికి అనిల్ కన్నీళ్ల పర్యంతం అయ్యాడు, కన్నీళ్లు ధారగా రావటం తండ్రిని హత్తుకోవటం యధాలాపంగా జరిగిపోయాయి తన తప్పును మన్నించమంటూ.

అందుకే అంటారు ముసలితనం రెండో బాల్యం అని. వృద్ధాప్యం లో తల్లితండ్రులకు కావలసింది డబ్బులు కాదు మనం పంచే ప్రేమ మాత్రమే, అలా ప్రేమనుకోరే తల్లితండ్రులకు వారిని వృద్ధాశ్రమంలో పడేయ్యకుండా అది పంచే పిల్లలకు నమస్సులు.

# పిల్లలలో సామాజిక బాధ్యత పెంచడం ఎలా?...



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

విద్యా క్షేత్రంలో భవిష్యత్తు తరాన్ని తయారు చేసే పనిలో నియమించబడటం అనేది ఆర్థిక, జీతాల లెక్కలకు సంబంధించిన వ్యవహారం కాదు. రోజువారి పాఠ్యాంశాలలో ఉన్న అంశాలను వల్లివేయటం ఎంత మాత్రం కాదు. ఆసక్తి ఉండి లేదా ఏదో ఉద్యోగం కోసం ఈ వృత్తిలోకి వచ్చినా ఇది ఒక పెద్ద బృహత్తరమైన పని. ఎందుకంటే మనకు మాత్రమే రేపటి సమాజం ఎలా ఉండాలో తయారు చేయగలిగిన శక్తి ఉంటుంది. విద్యార్థికి నాలుగు అక్షరాలు నేర్పటం కోసం పైనుంచి కిందవరకు అధికారులు, విధానాలు, సంస్కరణలు ఎన్ని ఉన్నా, ప్రధాన కేంద్రం విద్యార్థి మాత్రమే. ఈ విద్యార్థి చుట్టూనే మనం ఏమైనా మాట్లాడాలి, పని చేయాలి. గతంలో మట్టి ముద్దగా బడికి పిల్లలు వస్తారు, వారిని మనం ఎలా కావాలంటే అలా తీర్చిదిద్దుకోవచ్చు అనేవారు. కానీ నేడు చుట్టూ ప్రపంచీకరణ భ్రమలు, అవాస్తవ అంశాలు, విచ్చలవిడి స్వేచ్ఛ జీవితం కళ్ళ ముందుంది. ఇంటిదగ్గర క్రమశిక్షణ పెట్టాల్సిన తల్లిదండ్రులు ప్రపంచీకరణ నేపథ్యంలో ఏదో ఒక పని చేస్తేనే రోజు గడవడం కష్టమైపోయిన కాలంలో పిల్లల మీద శ్రద్ధ పెట్టడం సాధ్యం కాని పరిస్థితులు ఉన్నాయి. బడికి వచ్చే పిల్లలకి అక్షరజ్ఞానం మాత్రమే లేదు. కానీ ప్రపంచీకరణ భావజాలం టన్నుల కొద్దీ ఉంది. వీరిని సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తయారు చేయటం మన బాధ్యతగా ఉండాలి.

### ప్రపంచీకరణ ఏం నేర్పుతుంది :

నీవు మాత్రమే ప్రపంచంలో ఉన్నావు. పెద్ద, చిన్న ఎవరిని పట్టించుకోవాల్సిన పనిలేదు. రెక్కలు విచ్చుకుని ఎగిరిపో. ఎలా సంపాదించావు అన్నది కాదు? ఎంత సంపాదించావు, ఎంత విలాసంగా బ్రతుకుతున్నావు అన్నదే ముఖ్యం.! పోరాటం, నిజాయితీ, మాటతప్పనితనం, సమానత్వం, మానవత్వం, త్యాగం ఇవన్నీ నాన్‌సెన్స్, న్యూసెన్స్ మాటలు అని చెబుతుంది. ఇజాలు వేస్ట్ విహార యాత్రలు బెస్ట్ అని చెబుతుంది. వస్తువులను వినియోగించే పరికరంగా మనిషిని మార్చుతుంది. ఈరోజు మాత్రమే ఆలోచించు రేపటి గురించి పట్టించుకోవద్దు. నీలో నుంచి నిన్ను కూడా ఒంటరి చేస్తుంది. నిన్ను వంటరి చేయటానికి తన భావజాలం సరిపోకపోతే కులం, మతం, జాతి భావనను ప్రేరేపిస్తుంది. నాకే అన్ని తెలుసు అనే ధోరణి పెంచుతుంది. సాధించలేకపోతే చచ్చిపో అని ఖరాకండి గా చెబుతుంది. ఇంత కల్మషమైన భావజాలంతో విద్యార్థి మన పాఠశాలలోకి అడుగు పెడుతున్నారు. అయితే అందరి విద్యార్థులు ఈ ప్రపంచీకరణ భావజాలాన్ని వంటపట్టించుకోలేదు సుమా... కొంతమంది ఇంకా సమాజం పట్ల బాధ్యతతో తమ పూర్వీకుల త్యాగాలను మననం చేసుకుంటూ ఉన్న వారు మన బడిలోఉన్నారు. చెడ్డ పిల్లలనే వారు ఉండరు చుట్టూ ఉన్న సమాజ పరిణామాలు వారిని అలా మారుస్తాయనే స్పృహ ఉండాలి.

### బడిలో ఏం జరుగుతుంది :

అక్షర జ్ఞానం విద్యార్థులకు నేర్పటం కోసం, అప్పు ఇచ్చిన వారికి గణాంకాలు సమర్పించే పని చుట్టూ పాలకవర్గాలు ఉపాధ్యాయులు ఊపిరి ఆడకుండా చేస్తున్నా యి. వర్క్ పుస్తకాలు, టూల్ 1,2; యాప్‌లు, గిన్నిస్ బుక్ రికార్డ్స్, వీడియో కార్యక్రమాలు, నేర్చుకున్నది ఎంత అని అడిగే కంటే వీడియోలు అప్‌లోడ్ చేశారా లేదా అని డేటా చుట్టూ ఉపాధ్యాయులను సాలెగూడులో పెనవేసుకుపోయేటట్లు చేస్తున్నాయి. దేశభక్తి, నైతిక విలువలు, రాజ్యాంగం, సమానత్వం అంశాలు చెప్పాలని ఉన్నా అవకాశం లేకుండా కార్యక్రమాల మీద కార్యక్రమాలు, ఈవెంట్లకు వేదికగా పాఠశాల మారిపోయింది.

కొద్దిమంది ఉపాధ్యాయులు ఎన్ని ఆటంకాలు ఎదురైనా వీటిని అధికమిస్తూనే విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించడానికి కోసం ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఇలాంటి వాళ్ళందరిని మనం అభినందించాలి. మరికొద్ది మంది ఉపాధ్యాయులు ఇంటికి పరిమితం కావలసిన వారి వ్యక్తిగత నమ్మకాలను విద్యా క్షేత్రంలో ప్రదర్శిస్తున్నారు. అందరూ ఉండే బడిలో నమ్మకాలను, సాంప్రదా యాలను పాటించటం క్షమించరాని నేరం. ఈ బడి అందరిదీ, దీనిలో ఎలాంటి వ్యత్యాసాలు, అంతరాలు సృష్టించే పని మనం చేయకూడదు.

### బడిలో ఏం నేర్పాలి :

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశ ప్రత్యేకత చెప్పాలి. స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారిని తరిమి కొట్టడంలో అందరు భారతీయులు ఎలా పోరాడారో చెప్పాలి. గతంలో మంచిని స్వీకరించి చెడుని ఎలా త్యజించాలో నేర్పాలి. మనం అనుభవిస్తున్న అన్ని వస్తువులు అందరూ కలిసి తయారు చేస్తారనే సమిష్టి తత్వాన్ని నేర్పాలి. మూఢనమ్మకాలు స్థానంలో శాస్త్రీయ దృక్పథం నేర్పాలి. సాధించలేకపోతే నిరుత్సాహ పడకుండా మరింత పట్టుదలతో సాధించడానికి కృషి ఎలా చేయాలో నేర్పాలి. అవకాశం ఉంటే నెలలో ఒక రోజు ఫీల్డ్ ట్రిప్‌కు తీసుకుపోయి గ్రామాలలో కష్టజీవులు చేస్తున్న పనులు చూపాలి. పుస్తకాలను అధ్యయనం చేయటం అలవర్చాలి. ఆట, పాట పట్ల ఆసక్తిని పెంచాలి. ప్రకృతిని ప్రేమించడం, చుట్టూ ఉన్న జీవకోటిని ఆదరించడం నేర్పాలి. టెక్నాలజీ అవసరమే గాని ఆ టెక్నాలజీ మాయలో పడకూడదని చెప్పాలి. జీవుల మనుగడకు ఆక్సిజన్ ఎంత ముఖ్యమో ప్రతిక్షణం మానవులకు మానవత్వం అంత ముఖ్యమని చెప్పాలి.

సామాజిక కార్యకర్తలని తయారు చేయాలంటే మనం ముందు సామాజిక కార్యకర్తలుగా తయారు కావాలి. మనం విద్యార్థులకు బోధిస్తున్నామంటే మనం వీటన్నిటినీ పాటించేవారుగా, ఆదర్శంగా ఉండాలి. సమాజం పట్ల బాధ్యతగా మనం ఉంటూ మన దగ్గర విద్యను నేర్చుకోవటానికి వచ్చే ప్రతి విద్యార్థికి ఈ సామాజిక బాధ్యతను నేర్పే కర్తవ్యాన్ని తీసుకోవాలి.



సమస్యల పరిష్కారానికే పరిమితమైన

# జాయింట్ స్టాఫ్ కౌన్సిల్

దాదాపు 18 నెలల తర్వాత ఉద్యోగులు, ఉపాధ్యాయుల దీర్ఘకాల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. 2025 ఆగష్టు 20వ తేదీన ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె. విజయానంద్ గారి అధ్యక్షతన జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో గత ప్రభుత్వ హయాంలో సేకరించిన ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలు ఎంతవరకు పరిష్కారమయ్యాయనేది జిఏడి ప్రిన్సిపల్ సెక్రటరీ సంషేర్‌సింగ్ రావత్ వివరించారు.

గతంలో సేకరించిన మొత్తం 229 సమస్యలలో 115 సమస్యలు పరిష్కారంకాగా 114 సమస్యలు ఇంకా వివిధ డిపార్ట్‌మెంట్లలో పెండింగ్‌లో ఉన్నాయి. విద్యారంగానికి సంబంధించి మొత్తం 55 సమస్యలకు గాను 42 సమస్యలు పరిష్కారానికి నోచుకోగా, 13 సమస్యలపై ఇంకా అధికారులు నిర్ణయం తీసుకోవలసి ఉంది. పరిష్కరించిన ఉపాధ్యాయుల సమస్యలలో డిఎస్‌సి రిక్రూట్‌మెంట్, బదిలీలు, ప్రమోషన్లు, అప్‌గ్రేడేషన్ వంటి అంశాలు ఉన్నాయి.

విద్యారంగం పెండింగ్ సమస్యలకు సంబంధించి ప్లస్ టూ హైస్కూల్స్‌పై ప్రభుత్వ నిర్ణయం ఇప్పటికీ జరుగలేదు. అలాగే ఎయిడెడ్ టీచర్లకు హెల్త్‌కార్డులు, 2003 డిఎస్‌సి టీచర్లకు పాత పెన్షన్ విధానం వంటి సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిపై చర్చిస్తూ ప్రభుత్వ జూనియర్ కాలేజీలు బలహీన పడినందున తల్లిదండ్రులు తమ ఆడ బిడ్డల చదువు కోసం ప్లస్ టూ హైస్కూల్స్ వైపు చూస్తున్నారని, కాని, విద్యాశాఖ ధోరణి వల్ల ప్లస్ టూ హైస్కూల్స్ కూడా బలహీనపడుతున్నాయని, ఇప్పటికైనా ప్లస్ టూ హైస్కూల్స్‌ను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుటియఫ్ నాయకత్వం కోరింది. ప్లస్ టూ బోధించే ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని, ప్లస్ టూ టీచర్లకు సర్వీస్ రూల్స్ రూపొందించి అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని ప్రతిపాదించడం జరిగింది.

ప్రభుత్వ విధానాల వల్ల చాలా ఎయిడెడ్ పాఠశాలలు కనుమరుగై చాలామంది ఎయిడెడ్ టీచర్లు ప్రభుత్వ, పంచాయితీరాజ్, మున్సిపల్ పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయులుగా నియమించబడ్డారని, ఇక మిగిలిన ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు వందల సంఖ్యలో మాత్రమే మిగిలారని, హెల్త్‌కార్డులు మంజూరు మేనేజ్‌మెంట్ షేర్ చెల్లించాలని కోరుతున్నారని, కాని, మేనేజ్‌మెంట్లు పట్టించుకోని కారణంగా ఎయిడెడ్ టీచర్లు ప్రభుత్వ వైద్య సదుపాయాలను వినియోగించుకోలేకపోతున్నారని, కాబట్టి, ఉన్న కొద్దిమందికి మేనేజ్‌మెంట్ షేర్ ప్రభుత్వమే చెల్లించి హెల్త్‌కార్డులు అమలు చేయాలని, యుటియఫ్ నాయకత్వం ప్రభుత్వ ప్రధానకార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లింది. కాని పక్షంలో ఆర్‌టిసి, సిపిఎస్ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు వర్తింప జేయడానికి అనుసరించే విధానాన్నే ఎయిడెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కూడా వర్తింప జేయాలని కోరడం జరిగింది.

పై సమస్యలతో బాటు ప్రస్తుతం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను యుటియఫ్ నాయకత్వం ప్రస్తావించడంతో బాటు సత్వరమే పరిష్కరించాలని కోరడం జరిగింది.

**యుటియఫ్ ప్రస్తావించిన సమస్యలు :**

(1) రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు 12వ పిఆర్‌సి 01.07.2023 నుండి అమలు కావలసి ఉంది. గత ప్రభుత్వం 12వ పిఆర్‌సి కమీషనర్‌గా మన్మోహన్‌సింగ్, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. గారిని నియమించినప్పటికీ ఆయన రాజీనామా చేసి సంవత్సరం కాలం గడిచినందున జాప్యం లేకుండా తక్షణమే 12వ పిఆర్‌సి కమీషనర్‌ను నియమించాలి.

(2) 01.07.2023 నుండి అమలు కావలసిన 12వ పిఆర్‌సి, కమీషన్ ఏర్పాటులో జరుగుతున్న జాప్యం కారణంగా మరియు పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకుని 12వ పిఆర్‌సి ప్రకటించేలోపు 29% ఐ.ఆర్. తక్షణమే ప్రకటించాలి.

(3) 01.07.2023 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు 33.67% డిఏ చొప్పున చెల్లించ బడుతున్నది. కేంద్ర ప్రభుత్వం 01.01.2024 నుండి 4%, 01.07.2024 నుండి 3%, 01.01.2025 నుండి 2%, 01.07.2025 నుండి 3% చొప్పున ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా 4 విడతల డిఏ మంజూరు చేయవలసి ఉంది. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుని జనవరి 2024, జూలై 2024 నుండి చెల్లించవలసిన డిఏ తక్షణమే మంజూరు చేయాలి.

(4) 2025 సం॥లో 7,233 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించినప్పటికీ 11వ పిఆర్‌సి బకాయిలు 7,384కోట్లు,

డిఏ అరియర్లు 9,650 కోట్లు, సరెండర్ లీవులు దాదాపు 3,500కోట్లు ఉద్యోగులకు చెల్లించవలసి ఉంది. 2021లో పెట్టిన సరెండర్ లీవులు సైతం ఇప్పటికీ చెల్లించలేదు. కాబట్టి, ఉద్యోగ, ఉపాధ్యాయుల సరెండర్ లీవు బకాయిలు తక్షణమే చెల్లించాలి. మిగిలిన బకాయిలు ఎప్పుడు చెల్లించేది రూట్ మ్యాప్ ప్రకటించాలి.

(5) రిటైరు అవుతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రిటైర్‌మెంట్ గ్రాట్యుటీ గత 8 నెలలుగా నిలిపివేయబడింది. వారికి 11వ పిఆర్‌సి, డిఏ బకాయిలతో బాటు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, జిఐఎస్ తదితర పెన్షనరీ బెనిఫిట్స్ సైతం చెల్లించడం లేదు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి చేసిన సేవను దృష్టిలో పెట్టుకుని రిటైర్ అయిన వారికి పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి. అట్లే భవిష్యత్‌లో రిటైర్ అయ్యే వారి పెన్షనరీ బెనిఫిట్స్ ఎప్పటికప్పుడు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలి.

(6) కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలుకు ముందు నియామక ప్రక్రియ పూర్తయిన వారందరికీ కేంద్ర ప్రభుత్వం మెమో 57 ద్వారా పాత పెన్షన్ విధానం అమలు చేసింది. ఇప్పటికే 16 రాష్ట్రాలు మెమో 57ను పరిగణనలోకి తీసుకుని వారి ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేసారు. మన రాష్ట్రంలో కూడా ముగ్గురు ఐఏఎస్ ఆఫీసర్లకు పాత పెన్షన్ విధానం గత ప్రభుత్వం అమలు చేసింది. కాని, ఉద్యోగులకు మాత్రం జిపిఎస్ విధానాన్ని ముందుకు తెచ్చింది. చాలా రాష్ట్రాలు వారి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అమలు చేసారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను వంచించడమే తప్ప మరొకటి కాదు. కాబట్టి, తక్షణం ప్రస్తుతం స్పందించి అర్హులైన 11,500మంది సిపిఎస్ ఉద్యోగులకు మెమో 57 ప్రకారం పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలి.

(7) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి దాని స్థానే గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్‌ను గత ప్రభుత్వం చట్ట రూపంలో తీసుకువచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం దానిని అబియన్స్‌లో పెట్టింది. 01.09.2004 తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యా యులకు ప్రస్తుతం ఏ విధమైన పెన్షన్ స్కీమ్ అమలు జరుగుతున్నదో తెలియ రావడం లేదు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ ఇప్పటికీ పాత పద్ధతిలోనే ఎన్ఎస్‌డిఎల్‌కు జమ అవుతున్నది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానం ద్వారానే తమకు ఉద్యోగ భద్రత లభిస్తుందని భావిస్తున్నారు. కాబట్టి, 01.09. 2004 తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపా ధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలి.

(8) ప్రస్తుతం అమలు జరుగుతున్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు ప్రయోజనకారిగా లేదు. ఈ స్కీమ్ అందరికీ మంచి వైద్యాన్ని అందించేలా పటిష్టంగా అమలు చేయాలి.

(1) ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ఎన్‌టిఆర్ ట్రస్ట్‌కు బదిలీ చేయాలి.

(2) వైద్య ఖర్చులు బాగా పెరిగినందున మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల సీలింగ్ 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలి.

(3) జిల్లాలలో మెడికల్ బిల్లులు మంజూరు పరిమితి రూ.50వేల నుండి లక్షకు పెంచాలి.

(4) ఉద్యోగుల హెల్త్ చెకప్ నెట్‌వర్క్ ఆసుపత్రులకు వర్తింపజేయాలి.

(5) ఆర్‌టిసి, సిపిఎస్ పెన్షనర్లకు కూడా హెల్త్‌కార్డులు ఇవ్వాలి.

(6) 2018లో నిర్ణయించిన ప్యాకేజీ రేట్లనే ఇప్పుడు కూడా అమలు చేస్తున్నారు. ప్యాకేజీ రేట్లు పెంచకపోవడం వల్ల నెట్‌వర్క్ ఆసుపత్రులలో సరైన వైద్య సదుపాయాలు లభించడం లేదు. కాబట్టి, స్టీరింగ్ కమిటీ సమావేశం వెంటనే నిర్వహించి కొత్త ప్యాకేజీ రేట్లు నిర్ణయించేందుకు తగు చర్యలు తీసుకోవాలి.

(9) గత ప్రభుత్వ హయాంలో జిఓ ఎంఎస్ నం.114, తేదీ.21.10.2023 ద్వారా 10,117మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయుటకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాని, మెడికల్, అటవీ శాఖ మరియు ట్రైబల్ వెల్ఫేర్ సిఆర్‌టిలకు సంబంధించిన 3,324 కాంట్రాక్ట్ ఉద్యోగులు మాత్రమే రెగ్యులర్ అయినారు. ఈ ఉత్తర్వులలో పేర్కొన్న ఇంటర్మీడియట్, డిగ్రీ మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్ విభాగాలలో పనిచేస్తున్న 4,562మంది కాంట్రాక్ట్ లెక్చరర్లలో ఏ ఒక్కరూ రెగ్యులరైజేషన్‌కు నోచుకోలేదు. కాబట్టి, కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నత విద్యాశాఖ నుండి రప్పించి వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలి.

**ఉపాధ్యాయుల ప్రత్యేక సమస్యలు :**

(1) గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల నాయకులకు తాలూకా స్థాయి వరకు 21 రోజుల స్పెషల్ క్యాజువల్ లీవు మంజూరు చేస్తున్నారు. కాని ఉపాధ్యాయ సంఘాలలో తాలూకా స్థాయి కమిటీలు లేనందున జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులకే పరిమితం చేసారు. జిల్లాల పున:వ్యవస్థీకరణలో భాగంగా 13 జిల్లాలు 26 జిల్లాలుగా విభజించబడినప్పటికీ కేవలం 13 జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులకే 21 రోజుల స్పెషల్ క్యాజువల్ లీవు మంజూరు చేస్తున్నారు. కావున, 26 జిల్లాల గుర్తింపుపొందిన ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు 21 రోజుల స్పెషల్ క్యాజువల్ లీవు మంజూరు చేయాలి.

(2) ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల కామన్ సర్వీస్ రూల్స్ సమస్య దశాబ్దాలుగా అపరిష్కృతంగా మిగిలి పోతున్నది. కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించుటకు ఆటంకంగా ఉన్న నిబంధనలను మార్చుకొనుటకు రాష్ట్రపతి

అంగీకారం తెలిపినా విద్యాశాఖ అధికారుల వైఖరి వలన సమస్య పరిష్కారం కావడం లేదు. కాబట్టి, ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రభుత్వ పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల కామన్ సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారం చేయాలి.

(3) ఆటోమేటిక్ అడ్వాన్సుమెంట్ స్కీము నిబంధనల కారణంగా SPP-II స్కేలు పొందిన ఉద్యోగులు, ఉపా ధ్యాయులకు తదుపరి ప్రమోషన్ పొందిన పోస్టులో 6/12/18/24 సం॥ స్కేళ్ళు పొందే అవకాశం లేదు. ఈ కారణంగా ఉపాధ్యాయులు భారీగా నష్టపోతున్నారు. తాజాగా 11వ పిఆర్‌సిలో 30 సం॥ల సర్వీసు పూర్తిచేసిన వారికి SPP-IIB స్కేలు మంజూరు చేసారు. ఈ నేపథ్యంలో SPP-IIB స్కేలు పొందిన వారికి మినహా మిగిలిన ఉపాధ్యాయులకు ప్రమోషన్ పోస్టులో ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ అమలు అయ్యేటట్లుగా ఉత్తర్వులు సవరించాలి.

(4) కోవిడ్ కాలంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు వందలాది మంది మరణించారు. పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో తగినన్ని ఖాళీలు లేని కారణంగా సుమారు 980 కుటుంబాల కు కారుణ్య నియామకాలు నిలిచిపోయాయి. 2013లో విడుదల చేసిన మెమో 35252, తేదీ.04.12.2013 ఉత్తర్వులలో స్థానిక సంస్థలలో పనిచేసే ఉద్యోగుల వారసులకు ప్రభుత్వ డిపార్ట్‌మెంట్‌లో కారుణ్య నియామకం చేయరాదనే నిబంధన విధించిన కారణంగా వీరికి ఇతర డిపార్ట్‌మెంట్లలో ఖాళీలు ఉన్నప్పటికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కావడం లేదు. కాబట్టి, మెమో 35252ను రద్దు చేసి కోవిడ్ కాలంలో మరణించిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల కుటుంబాల వారసులకు డిపార్ట్‌మెంట్‌తో నిమిత్తం లేకుండా తక్షణమే కారుణ్యనియామకాలు కల్పించాలి.

(5) మోడల్ స్కూల్స్‌లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది కోవిడ్ కాలంలో 17మంది మరణించారు. వారి కుటుంబాలకు కారుణ్యనియామకాలు వర్తింపజేయనందున ఆర్థికంగా పలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి, మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తూ మరణించిన ఉపాధ్యాయుల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలి. దీనితోబాటు మోడల్ స్కూల్ టీచర్లకు సర్వీస్ రూల్స్ రూపొందించాలి.

(6) డిఎస్‌సి, 2025లో 16,374 పోస్టులు భర్తీ చేస్తున్నప్పటికీ ఇంకా ప్రతీ జిల్లాలో 200-300 ఖాళీలు మిగులు ఉన్నాయి. ఆ ఖాళీలను కూడా ప్రస్తుత డిఎస్‌సిలోనే భర్తీ చేసేటట్లు విద్యాశాఖను ఆదేశించాలి.

(7) ఉపాధ్యాయులకు అంతర్‌జిల్లా బదిలీల జిఓలో మ్యూచువల్, స్పౌజ్ కేటగిరిలతో బాటు సాధారణ ఉపాధ్యాయులకు కూడా అవకాశం కల్పించాలి.

(8) జిల్లాల పునర్విభజన కారణంగా ఇతర జిల్లాలకు కేటాయించిన మండలాలలో పనిచేస్తున్న పంచాయితీరాజ్ ఉద్యోగ, ఉపా ధ్యాయుల పిఎఫ్ జమలు వారి ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలలో జమ అగుట లేదు. వీరి ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు పూర్వపు ఉమ్మడి జిల్లా పరిషత్ వారే నిర్వహిస్తున్నారు. దీనివల్ల రిటైర్ అవుతున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతున్నది. కాబట్టి, ప్రస్తుతం ఏ జిల్లాలలో పనిచేస్తున్న ప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ సొమ్ము వారి వారి ఖాతాలకు జమ అయ్యేలా సిఎఫ్‌ఎంఎస్ వారికి తగు ఉత్తర్వులు జారీ చేయాలి.

(9) ప్రభుత్వ, పంచాయితీరాజ్, మున్సిపల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బంది కొరత ఎక్కువగా ఉంది. ముఖ్యంగా రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ నిర్వహించవలసిన విధులు ఉపాధ్యాయులే నిర్వహించవలసి రావడం వల్ల ఉపాధ్యాయుల బోధనా సమయానికి ఆటంకం కలుగుతున్నది. విద్యా రంగానికి సంబంధించిన ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వ గ్రామ, వార్డు సచివాలయాలలో వెల్ఫేర్ అసిస్టెంట్లను నియమించడం జరిగింది. వీరు డిగ్రీతో బాటు బిఇడి కూడా చదువుకుని ఉన్నారు. కాబట్టి, గ్రామ, వార్డు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లను ఉన్నత పాఠశాలల్లో నియమిస్తే ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడంతోబాటు, జూనియర్ అసిస్టెంట్ల విధులు కూడా నిర్వర్తించగలుగుతారు. తద్వారా పాఠశాలల్లో నాన్‌టీచింగ్ సిబ్బంది కొరత తీరే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ప్రతిపాదనను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

(10) 1998, 2008 డిఎస్‌సిలలో ఎంపికైన సుమారు 6వేలమంది ఉపాధ్యాయులు మినిమమ్ టైమ్ స్కేల్ టీచర్లుగా విద్యాశాఖలో పనిచేస్తున్నారు. వీరి సర్వీస్‌లను రెగ్యులరైజ్ చేయడంతో బాటు పదవీ విరమణ వయసు 62 సం॥లకు పెంపుదల చేయాలి.

(11) 9వ పిఆర్‌సి (2010)లో రెండు ఫ్యామిలీ పెన్షన్‌లు పొందు తున్న వారికి ఇచ్చే గరిష్ట ఫ్యామిలీ పెన్షన్ రూ.27,830 లుగా నిర్ణయించారు. తర్వాత అమలు అయిన 10వ, 11వ పిఆర్‌సిలలో రివైజ్ చేయనందున ఆ కుటుంబాలు ఇప్పటికీ రూ.27,830 మాత్రమే పెన్షన్ పొందుతున్నారు. కాబట్టి, రెండు ఫ్యామిలీ పెన్షన్ల గరిష్ట పెన్షన్ 11వ పిఆర్‌సికి అను గుణంగా రివైజ్ చేయాలి.

(12) మున్సిపల్ టీచర్లకు పిఎఫ్ జమలు నిమిత్తం పిడి అకౌంట్లు ప్రారంభించినప్పటికి మున్సిపల్ శాఖనుండి తగు ఉత్తర్వులు లేనందున అవి నిరుపయోగంగా మారాయి. కాబట్టి, మున్సిపల్ శాఖ తక్షణమే దృష్టి సారించి, మున్సిపల్ టీచర్ల పిఎఫ్ సమస్య పరిష్కారం చేయాలి.

చర్చల సందర్భంగా సమస్యలన్నిటిని ఏపిజెఏసి చైర్మన్ విద్యాసాగర్, ఏపిజెఏసి సెక్రటరీ జనరల్ కె.ఎస్.ఎస్. ప్రసాద్ సమర్థవంతంగా వివరించడం జరిగింది. అనంతరం యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్. ప్రసాద్ ప్రాతినిధ్యపు లేఖ ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి సమర్పించారు. ఈ సందర్భంగా సమస్యలన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ హామీ ఇచ్చారు.

# యుటిఎఫ్ నూతన భవన ప్రారంభోత్సవం

**అనంతపురం జిల్లా, ఉరవకొండ మండలం**




విద్యారంగాన్ని కాపాడుకుని ప్రభుత్వ బడులు నిలబెట్టుకోవడంతో పాటు చరిత్రను మార్చి పాఠ్యపుస్తకాలు ముద్రిస్తున్న బీజేపీ మతతత్వ భావజాలాన్ని అడ్డుకుందామని తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ గోపీమూర్తి పేర్కొన్నారు. ఆగష్టు 17న ఉరవకొండ జోన్ యుటిఎఫ్ నూతన భవన ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్సీ గోపీమూర్తి, పూర్వ ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, గేయానంద్ హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా జాతీయ జెండాను బి.గోపీమూర్తి, ఎస్‌టిఎఫ్ఐ జెండాను డా॥ యం. గేయానంద్, యుటిఎఫ్ జెండాను షాషావలి ఆవిష్కరించారు. అనంతరం నూతన యుటిఎఫ్ భవనాన్ని ప్రారంభించారు. అంతకు మునుపు భారీ ర్యాలీ నిర్వహించారు.

యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్ప చౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో **ఎమ్మెల్సీ బి.గోపి మూర్తి** మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మతతత్వ పోకడలను అనుసరిస్తూ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడానికి పూనుకుందన్నారు. విద్యా వ్యవస్థ నిర్వీర్యమైతే ఉద్యోగ వ్యవస్థ కూడా పాడవుతుందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న విధానాలతో 9 రకాల పాఠశాలలతో భవిష్యత్తులో ప్రభుత్వ విద్య కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థి విద్యా కేంద్ర విధానం కాకుండా ఆఫీసర్ సెంటర్ విద్యావిధానం ఉందన్నారు. చదువు చెప్పకుండా ఉపాధ్యా యుల చేతికి సంకెళ్లు వేశారన్నారు. సామాజిక స్పృహ రాజ్యాంగ ఆదేశ సూత్రాల్లో ఉందేకాని పాలకుల ఆచరణలో లేదన్నారు. ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో డబ్బులు ఇచ్చి ప్రైవేట్ రంగం వైపు తరలిపోయే విధంగా చేస్తోందని విమర్శించారు. బలిపీఠం ఎక్కబోతున్న పాఠశాలలను రక్షించుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వ బడిని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**పూర్వ ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు** మాట్లాడుతూ కొంతమంది. గురువులు పుస్తకాలలో ఉన్న వాటిని విద్యార్థులకు నేర్పు తున్నారే కానీ సమాజం గురించి, శ్రమ, విలువలు గూర్చి తెలపడం లేదన్నారు. బడి ప్రజాస్వామ్య బద్ధంగా ఉన్న వ్యక్తిని తయారు చేయాలన్నారు. ప్రస్తుత విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వం తమ భావజాలంతో నింపేస్తూ చరిత్రను వక్రీకరించి చరిత్ర మార్చి పాఠ్యపుస్తకాలు తెస్తోందని ఇది సరైన విధానం కాదని అన్నారు. వామపక్ష ప్రజాతంత్ర పోరాటాల ద్వారా సాధించుకున్న వన్నీ బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ఒక్కొక్కటిగా పోగొట్టు కుంటున్నామని, రేపటి తరానికి బిజెపి విధానాలు తీవ్ర నష్టాన్ని చేకూర్చే విధంగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ రంగం సంస్థలు ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయన్నారు. ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, విద్యుత్ రంగం తదితర రంగాలు అందుకు నిదర్శనా లన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక విద్య వ్యవస్థను ప్రపంచ బ్యాంకు ప్రయోగశాలగా మార్చేశారన్నారు. యుటిఎఫ్ కార్యకర్తలు ప్రపంచ దృక్పథాన్ని అర్థం చేసుకొని మన సమాజాన్ని చైతన్యవంతం చేసేలా ఉండాలని సూచించారు.

**పూర్వ ఎమ్మెల్సీ గేయానంద్** మాట్లాడుతూ జిల్లా కేంద్రం తర్వాత ఉరవకొండ జోన్‌లో ఉన్న యుటిఎఫ్ నాయకుల పోరాట స్ఫూర్తి, త్యాగము ఎనలేనిదన్నారు.

ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జయ చంద్రారెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, మహిళా కళాశాల ప్రిన్సిపల్ షాషావలి, మండల విద్యాశాఖ అధికారులు తిమ్మప్ప, వీరన్న, జిల్లా నాయకులు రాఘవేంద్ర, సంజీవ కుమార్, శేఖర్, రాజశేఖర్, దేవేంద్రమ్మ, సరళ, ప్రమీల, చంద్రశేఖర్, ఈశ్వరయ్య, వెంకటరామిరెడ్డి, రవికుమార్, హనుమంతు రెడ్డి, అర్జున్, మండల నాయకులు లక్ష్మీనారాయణ, ఎర్రిస్వామి, రఘు, శ్రీనివాసులు, ఉమాపతి, పావన, మురళి, జయరాములు, బండయ్య, నాగరాజు, శ్రీనివాస గుప్తా, మోడల్ స్కూల్ కన్వీనర్ వెంకటేశులు, ఇస్లాం భాష శ్రీధర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.




## మెమో 57 అమలు చేయాలి

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 16,449 ఉపాధ్యాయుల నియామకాల కోసం 2003 నవంబర్‌లో నోటిఫికేషన్ విడుదల చేసింది. 2004 ఏప్రిల్ 4,5,6 తేదీల్లో పరీక్షలు నిర్వహించి, ఫలితాలను 2004 జూన్‌లో విడుదల చేసింది. అదే నెలలో అభ్యర్థుల ఎంపిక జాబితాలను ప్రకటించి, సర్టిఫికెట్లను పరిశీలించి, వెంటనే నియామకాల కోసం షెడ్యూల్ విడుదల చేయాలని నిర్ణయించారు. కానీ ప్రభుత్వం పరిపాలనాపరమైన కారణాలతో కాలయాపన చేసింది. దీంతో ఎంపికయిన డిఎస్సి-2003 అభ్యర్థులు ఉద్యమ బాట పట్టడంతో ప్రభుత్వం నవంబర్ -2005లో నియామకాలు పూర్తిచేసింది.

జనవరి-1, 2004 నుంచి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు నూతన్ పెన్షన్ విధానాన్ని (ఎన్‌పీఎస్) అమల్లోకి తీసుకొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 1, 2004 తర్వాత నియమించ బడిన ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని అమలు చేసింది. డిఎస్సీ-2003లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో సీపీఎస్ విధానం గురించి పేర్కొనకపోయినా వారికి సీపీఎస్ ఖాతా ప్రారంభించింది. దీంతో ఆందోళనకు గురైన ఉపాధ్యాయులు, సంఘాలు ప్రభుత్వ పెద్దలను అనేకసార్లు కలిసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తులు చేసినా, ప్రభుత్వం పట్టించుకోలేదు. డిఎస్సి-2003 ఉపాధ్యాయులే గాక అనేక రకాల ఉద్యోగులకు వివిధ కారణాల వల్ల సెప్టెంబర్, 2004 తర్వాత నియామకాలు జరిగాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం 1) డిఎస్సి-2003 ఉపాధ్యాయులు 7,361, పోలీస్ కానిస్టేబుల్స్ 1,821, గ్రూప్-2 సర్వీస్ ఉద్యోగులు 1,800... మొత్తంగా 10,982 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులున్నారు. అనేక న్యాయ మరియు ప్రత్యక్ష పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మెమో 57 విడుదల చేసింది. దాని ప్రకారం...

జనవరి 1, 2004కు ముందు నోటిఫై చేయబడి కొత్త పెన్షన్ అమలుకు ముందే ఎంపికై జనవరి 1, 2004 తరువాత నియమితులైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వన్ టైం ఓపీఎస్ (పాత పెన్షన్) ఆప్షన్‌ను కేంద్ర ప్రభుత్వం కల్పించింది. దాంతో భారతీయ రైల్వే, తపాలా, సెంట్రల్ బెటాలియన్ ఫోర్స్ తదితర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, సుమారు 16 రాష్ట్రాల్లోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్‌ను పునరుద్ధరించారు.

కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం పాత పెన్షన్ అమలుకై నిర్ణయం తీసుకోలేదు. గత ప్రభుత్వం 2022లో ఉద్యోగ సమస్యలపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం కేంద్ర ప్రభుత్వ మెమో 57 అనుసరించి డిఎస్సి-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి అంగీకరించింది. అలాగే 2024 ఫిబ్రవరిలో ఉద్యోగ సంఘాలతో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో కూడా అర్హత గల ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి లిఖితపూర్వక హామీ ఇచ్చింది.

ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియ, నిబంధనలకు సంబంధించి సుప్రీం కోర్టు నవంబర్ 7, 2023న కీలక తీర్పు వెల్లడించింది. రిక్రూట్‌మెంట్ మధ్యలో రూల్స్ మార్చకూడదని, ఉద్యోగ నియామక ప్రక్రియ నిబంధనలు ఏకపక్షంగా ఉండకూడదని కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పేర్కొన్న ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాలని, వివక్షకు తావు ఉండరాదని పేర్కొంది. గత ప్రభుత్వం ఉద్యోగులకు హామీ ఇచ్చి కూడా మొండి చేయి చూపించింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏడాది దాటినా ఈ సమస్య పట్ల సాచివేత ధోరణితోనే ఉంది. దీనికి సంబంధించిన ఫైల్ ఆర్థిక శాఖ వద్ద సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉంది. మెమో 57 ప్రకారం పాత పెన్షన్ పునరుద్ధరణకు కేంద్రం, రాష్ట్రాలకు ప్రత్యేక మార్గదర్శకాలు ఇవ్వనవసరం లేదు. గనుక, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రాష్ట్రంలో ఉన్న 11,000మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.


## ఐక్యఉపాధ్యాయ

| | |
|---|---|
| సంవత్సరం చందా | రూ. 200.00 |
| 2 సం॥ల చందా | రూ. 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కలర్ పేజీ | రూ. | 30,000.00 |
| 2,3 కలర్ పేజీ | రూ. | 20,000.00 |
| లోపలి కలర్ పేజీ | రూ. | 15,000.00 |

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
E-Mail Id
ikyopadhyaya1975@gmail.com

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయుడు జూన్‌లో పదోన్నతి పొంది, పదోన్నతి రోజున పదోన్నతి పోస్టులో ఎఫ్ఆర్ 22(బి) ప్రకారం వేతన స్థిరీకరణ చేసారు. క్రింది పోస్టులో వారి వార్షిక ఇంక్రిమెంట్ సెప్టెంబర్. ఆయన ఆగష్టు 31న రిటైరయ్యారు. సెప్టెంబర్ ఇంక్రిమెంట్ పెన్షన్ కు లెక్కిస్తారా?

– **వీరాంజనేయులు,** ప్రకాశం

**జవాబు :** ఆ ఉపాధ్యాయుని వేతనం జూన్‌లో ఎఫ్ఆర్ 22(బి) ప్రకారం వేతన స్థిరీకరణ జరిగినందున తదుపరి ఇంక్రి మెంట్ తదుపరి జూన్‌లో వస్తుంది. సెప్టెంబర్ ఇంక్రిమెంట్ ఉండదు. కావున పెన్షన్‌కు లెక్కింపు సమస్య ఉత్పన్నం కాదు.

మరింత వివరణ :ఒకవేళ సదరు ఉపాధ్యాయుడు జూన్‌లో పదోన్నతి పొందినప్పటికీ ఆయన వార్షిక ఇంక్రిమెంట్ నెల సెప్టెంబరులో ఎఫ్ఆర్ 22(బి) ప్రకారం వేతన స్థిరీకరణ చేయించుకుని ఉంటే ఆగష్టు 31న రిటైరు అయినప్పటికీ సెప్టెంబరు ఇంక్రిమెంట్‌ను పెన్షన్‌కు లెక్కిస్తారు.

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయునికి గ్రూప్ ఇన్సూరెన్స్‌గా ప్రతినెలా రూ.120లు మినహాయిస్తున్నారు. గత నెల పొరపాటున రూ.60లు మాత్రమే మినహాయించారు. ఎలా సరి చేయాలి?

– **బి.విశ్వనాథం,** చిత్తూరు

**జవాబు :** సిఎఫ్ఎంఎస్‌లో చలానా ద్వారా చెల్లించి సదరు విషయాన్ని సేవా పుస్తకంలో నమోదు చేయించండి.

**ప్రశ్న :** ఉపాధ్యాయుల కుటుంబ సభ్యుల వివరాలు సేవా పుస్తకంలో విధిగా నమోదు చేయాలా?

– **సి.గుణశేఖర్,** చిత్తూరు

**జవాబు :** అవును. ఉద్యోగి, ఉపాధ్యాయుల కుటుంబ సభ్యుల వివరాలు తప్పనిసరిగా సేవా పుస్తకంలో నమోదు చేయాలి.

**ప్రశ్న :** అంతర్‌జిల్లా బదిలీలలో మ్యూచువల్ లేని నాన్ స్పౌజ్ ఉపాధ్యాయులకు అవకాశం లేదా?

– **బి.సర్వోన్నతరావు,** నెల్లూరు

**జవాబు :** ప్రస్తుతం జరుగుతున్న అంతర్‌జిల్లా బదిలీలలో స్పౌజ్ మరియు పరస్పర అంగీకార బదిలీలకు మాత్రమే అవకాశం ఇచ్చారు. మిగిలిన వారికి కూడా అవకాశం ఇవ్వాలని యుటిఎఫ్ తరపున ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయటం జరిగింది.

**ప్రశ్న :** అంతర్‌జిల్లా బదిలీలపై వచ్చిన ఉపాధ్యాయుల సీనియార్టీ ఎలా లెక్కిస్తారు? కొందరికి మొత్తం సీనియార్టీ తీసుకోవడం జరిగిందా?

– **ఎల్.శ్రీదేవి,** ఏలూరు

**జవాబు :** అంతర్‌జిల్లా బదిలీలపై వచ్చిన వారి సీనియార్టీ బదిలీ కాబడిన జిల్లాలో చేరినప్పటినుండే వర్తిస్తుంది. అయితే 610 జిఓ ద్వారా అంతర్‌జిల్లా బదిలీ అయిన వారికి మాత్రం సీనియార్టీ రక్షణ ఉంటుంది.

**ప్రశ్న :** మహిళలకు హారిజంటల్ రిజర్వేషన్ కల్పించారు కదా? దాని గురించి వివరించండి?

– **ఎస్.జానకి,** విజయనగరం

**జవాబు :** ఇంతకుపూర్వం ఉన్న రిజర్వేషన్ ప్రకారం ప్రతి కమ్యూనిటీలో జనరల్‌తో సంబంధం లేకుండా మహిళలకు 33 1/3శాతం రిజర్వేషన్ కల్పించాలి. ఇప్పుడు హారిజంటల్ రిజర్వేషన్ అమలు చేస్తూ జిఓ 77 జిఏడి, తేదీ.02.08.2023న విడుదల చేసి నందున సదరు ఉత్తర్వుల ప్రకారం మహిళలకు ఆ,యా కమ్యూనిటీలలో జనరల్ కేటగిరీ కూడా కలుపుకుని మొత్తం మీద 33 1/3 శాతం రిజర్వేషన్ మాత్రమే వర్తిస్తుంది.

**ప్రశ్న :** ఒక కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉద్యోగికి, శాఖాపరమైన పరీక్షలు ఉత్తీర్ణత కానందు వలన 24 సం॥ల స్కేలు మంజూరు కాలేదు. అతను 30 సం॥ల సర్వీసు పూర్తి చేసారు. ఆయనకు 30 సం॥ల ఇంక్రిమెంట్ ఇవ్వవచ్చా?

– **వాసు,** గుంటూరు

**జవాబు :** జిఓ ఎంఎస్ నం.1 ఆర్థిక, తేదీ.17.01.2022 నందు 30 సం॥ల సర్వీసు నిండిన ఉద్యోగికి 24 సం॥ల స్కేలులోనే ఒక ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని పేర్కొనడం జరిగింది. కావున మీరు పేర్కొన్న ఉద్యోగికి 24 సం॥ స్కేలు మంజూరు కానందున, ఆయనకు 30 సం॥ల ఇంక్రిమెంట్ మంజూరు చేసే అవకాశమే లేదు.

**ప్రశ్న :** ఒక ఉద్యోగి విదేశాలకు వెళ్ళి 6 నెలలు అర్ధజీతపు సెలవులో ఉన్నారు. ఈ ఆరు నెలల మధ్య కాలంలో ఆయనకు ఇంక్రిమెంట్ ఉన్నందున, ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని దరఖాస్తు చేయగా ఆర్థిక లాభం వేతనం చేరిన తేదీ నుండి మాత్రమే ఇస్తామని అధికారులు చెబుతున్నారు. సరియైనదేనా?

– **శ్రీకృష్ణ,** నెల్లూరు

**జవాబు :** సరియైనదే. సెలవు కాలపు జీతము అంటే సెలవు ముందు రోజు వర్తించే వేతనము ప్రకారమే సెలవు కాలానికి వేతనం చెల్లిస్తారు. అందువలన సెలవు మధ్యలో ఇంక్రిమెంట్ వచ్చినప్పుడు ఉద్యోగి తిరిగి విధులలో చేరిన తేదీ నుండి మాత్రమే ఆర్థిక లాభం వర్తిస్తుంది.

# ఉద్యమ వార్తలు

ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఉపాధ్యాయ పోస్టుల క్రమబద్ధీకరణ, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తయి రెండు నెలలైనా క్యాడర్ స్ట్రెంగ్త్, పొజిషన్ ఐడిల సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల సదరు ఉపాధ్యాయులకు వేతనాలు లేని పరిస్థితి ఒక వైపు, బదిలీలు పూర్తయినా రిలీవర్ లేక బదిలీలు అమలు కాకపోవడం మరోవైపు, విద్యాసంవత్సరం ప్రారంభం నుండే బోధనను నియంత్రిస్తూ బోధనేతరపనులతో వేధించడం ఇంకోవైపు, యోగాంధ్ర, మెగా పి టి ఎం, లీడర్ షిప్, ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా తరగతుల వంటి అప్రాధాన్యతాంశాల కొరకు విద్యార్థుల విలువైన సమయాన్ని వృధా చేయడమే గాక, ఉపాధ్యాయులను మానసికంగా వేధిస్తు, ప్రభుత్వ పాఠశాలలను విచ్చిన్నం చేసే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జూలై 26 న అన్ని జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయాల ముందు నిరసన తెలపాలన్న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీలన్నీ స్పందించి, కార్యక్రమం జయప్రదం చేశారు. ఆయా జిల్లాల్లో రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు కార్యకర్తలుహాజరైపాల్గొన్నారు.

**శ్రీకాకుళం**

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి, కోశాధికారి బి.రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి కిషోర్ కుమార్, జిల్లా కార్యదర్శి పి సూర్యప్రకాశరావు, సురేష్, స్వర్ణకుమారి, రవీంద్ర, యుటిఎఫ్ పూర్వ కార్యదర్శి గిరిధర్, రాష్ట్ర కౌన్సిలర్లు పి.అప్పారావు, వై.ఉమాశంకర్, బాబూరావు, ఉమాభాస్కర్, కోదండ రామయ్య, త్రినాథ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**పార్వతీపురం మన్యం**

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మురళీ మోహనరావు, జిల్లా ప్రధానకార్యదర్శి కె. భాస్కరరావు, జిల్లా కార్యదర్శులు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విజయనగరం**

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాసరావు,




జెఎవిఆర్ కె ఈశ్వరరావు, రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, డి.రాము, యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జె.ఆర్.సి పట్నాయక్, కోశాధికారి భాస్కరరావు, జిల్లా కార్యదర్శులు కె.ప్రసాద రావు, శ్రీదేవి, సిహెచ్ తిరుపతి నాయుడు, ఎన్.సత్యనారాయణ, రాజారావు, అల్లు శంకరరావు, సత్య శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం**

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఆర్. అంబేద్కర్, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి టి అప్పారావు, గాజువాక అధ్యక్షులు ఇమంది ప్రసాద్, జిల్లా సహాధ్యక్షులు ఎన్ ప్రభాకర్, జిల్లా కోశాధికారి కె రాంబాబు, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం, రియాజ్ అహ్మద్, టి.జగన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు విజయ కుమారి, గాజువాక మండల శాఖ అధ్యక్షులు ఇమంది ప్రసాద్, ప్రధానకార్యదర్శి ఎస్ నూక రాజు, భీమిలి మండల శాఖ అధ్యక్షులు సంతోష్, పెందుర్తి మండల శాఖ అధ్యక్షులు జి.అప్పలరాము, చిన గదిలి గౌరవాధ్యక్షులు ఎన్ ప్రసాద్, జగన్, ఆనందపురం బాధ్యులు వై భాస్కర్, ప్రసాద్, సీతమ్మ తార ప్రధాన కార్యదర్శి ఎస్ శోభ, సీనియర్ నాయకులు ఉషారాణి, విజయ్ కుమార్,హక్, మురళి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

**అనకాపల్లి**

యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీమతి వత్సవాయి శ్రీలక్ష్మి, జిల్లా సహాధ్యక్షులు రొంగలి అక్కు నాయుడు, జిల్లా కార్యదర్శులు గుత్తుల సూర్యప్రకాష్, శేషు కుమార్, రమేష్ రావు, సీనియర్ నాయకులు జి.కె.ఆర్ స్వామి, అలివేలు, ఎల్లయ్య బాబు, ఉప్పాడ రాము, మామిడి బాబురావు, రవి, ఆశ, నూతన్, శివశ్రీ,, వేణి, ఈశ్వర్, జగన్, దినకర్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**అల్లూరి సీతారామరాజు పాడేరు**

జిల్లా అధ్యక్షులు వి. మహేశ్వరరావు,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు పి. దేముడు, ఎస్. కన్నయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. రాజు, యం శ్రీను, ఎస్ గంగాధర్ ఎస్ బాలకష్ణ కె. రాజారావు, టి.సుబ్బా రావు జి. శ్యామ్ ఈశ్వంనాయుడు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయకర్, షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ్‌గౌరీ, కోశాధికారి యూఎస్ఆర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శులు శ్రీమణి, రమేష్ దయానిధి, ఎం. శ్రీనివాస్, ప్రకాశరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపస్ రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీఈఓ కార్యాలయ ఏడీ వెంకట్రాజుకు వినతిపత్రం సమర్పించారు.

**పశ్చిమగోదావరి**

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ఎస్. విజయ రామరాజు, ఎకెవి. రామభద్రం, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్. పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు రాజశేఖర్, రామకృష్ణం రాజు, రామకృష్ణ ప్రసాద్, కృష్ణకుమారి, బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఏలూరు**

యుటిఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు షేక్ ముస్తఫా అలీ, రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిణి, జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రవికుమార్, జిల్లా సహాధ్యక్షులు ఎస్ సుధారాణి, జిల్లా కోశాధికారి జి వీ రంగమోహన్, జిల్లా కార్యదర్శులు ఎన్ రాంబాబు, కే కమల్ కుమార్,ఈ శివ శంకర్, జి అంజనా దేవి వివిధ మండలాల నాయకత్వం పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్.**

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఏ సుందరయ్య, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్, జిల్లా సహాధ్యక్షుడు ఎం.కృష్ణయ్య, పి.లీల, జిల్లా కోశాధికారి పి నాగేశ్వర రావు, జిల్లా కార్యదర్శులు డి హరి ప్రసాద్, బి.రెడ్ స్టార్, ఎం. లింగారెడ్డి, జై

సుధానంద్, ఎస్ కే.ప్రైమర్ సాహెబ్, వి కొండలరావు, ఏ గోపాలకృష్ణ, జే రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ ఏ.అనంత్ కుమార్ వివిధ మండలాల నాయకులు పి.రామారావు, చందన వెంకట రమణ, ఏ.భరత్, అల్లిక నరసింహారావు, జి.ముక్తేశ్వర రావు, జే.కృష్ణ, బి.సూర్య నారాయణ, యస్.చలపతిరావు, ఏ గోపాలకృష్ణ ఎస్ గంగాధర్ రావు, సిటీ నాయకులు జి విజయలక్ష్మి, ఎస్.కె ప్రైమర్స్ సైదా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా**

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేఏ. ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎండి షౌకత్ హుస్సేన్, బి.కనకారావు, గౌరవాధ్యక్షులు జె.లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజా శ్రీధర్, బిజీ గోపాలకష్ణ, పివి రమణ, ఆడిట్ కమిటీ మెంబర్ జె.ప్రసాదరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రంగనాథ్, ఎం. విజయశ్రీ పాల్గొన్నారు. అనంతరం డిఇఒ పి.వి.జె.రామా రావుకు వినతిపత్రం అందించారు.

**గుంటూరు**

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర రావు, ఎం. కళాధర్, యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆది నారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందు, బి.పసాదు, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్, గుంటూరు నగర అధ్యక్షులు ఎం.చిన్నయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పల్నాడు**

పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాస రెడ్డి, ఎం. మోహనరావు, జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ ఖాసిం పీర, సహాధ్యక్షులు జె.వి.డి. నాయక్, ట్రెజరర్ ఎం. రవిబాబు, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్. సుందరావు, జిల్లా కార్యదర్శులు శ్రీమతి ఉషా శౌరి రాణి, కె. తిరుపతి స్వామి, జి. ఆంజనేయులు, ఎస్.కె. జమాల్ లు మరియు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెద్ద ఎత్తున ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రకాశం**

యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై, గౌరవాధ్యక్షుడు ఎస్. రవి, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి, కోశాధికారి, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ప్రభాకరరెడ్డి, కె.వెంకయ్య, మండలాల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నెల్లూరు**

జిల్లా అధ్యక్షులు వి.వి.శేషులు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ, జిల్లా గౌరవాధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య, పి.సుభాషిని, జిల్లా కోశాధికారి ఎ. మురళీధర్ రావు, జిల్లా కార్యదర్శులు ఎన్.సురేంద్ర బాబు, కె.నాగిరెడ్డి, ఎస్.కె.ఖాజావలి, కె.అనిల్ కుమార్, ఎన్. రమణయ్య, ఆర్. శైలజ, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్. మధుసూదన్ రావు ఆర్. సీనయ్య, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున రావు, ఫ్యామిలీ వెల్ఫేర్ జిల్లా కోశాధికారి ఎస్.కె. జమీర్ అహ్మద్ మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యుటియఫ్ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

**తిరుపతి**

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కే ముత్యాల రెడ్డి, గౌరవాధ్యక్షులు దండు రామచంద్రయ్య, సహాధ్యక్షులు కుమారస్వామి, గీతమ్మ, కోశాధికారి మోహన్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా కార్యదర్శులు, సురేష్, వెంకటకృష్ణ, పద్మజ, ఆదినారాయణ, ఆర్ నాగరాజు, ఎన్ మోహన్, చంద్రశేఖర్, భక్తవత్సలం, నరసింహ, గుణశేఖర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరు**

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం సోమశేఖర్ నాయుడు, ఎస్ మణిగండన్, యుటిఎఫ్ సహాధ్యక్షులు కె. రెడ్డెప్ప నాయుడు, ఎస్ రెహానా బేగం, కోశాధికారి కె ప్రసన్న కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్పి బాషా, జిల్లా కార్యదర్శులు సీపీ ప్రకాష్, ఏకాంబరం, పార్థసారథి, పంటపల్లి సురేష్, శశికుమార్, సాధన కుమార్, వంశీ కృష్ణ, శేఖర్, రాజేష్ కుమార్, నాగరాజ, రాఘవుల నాయుడు, జయచంద్ర రెడ్డి, చిరంజీవి, పెద్దబ్బరెడ్డి లతోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**అన్నమయ్య**

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి హరి ప్రసాద్, షేక్ జాబీర్, జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్ నాయుడు, జిల్లా కోశాధికారి బి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు దావుద్దీన్, పురం వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిలర్ టి. శివారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్ర రెడ్డి, జిల్లా ప్రచురణల విభాగం కన్వీనర్ కె విజయ కుమార్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు రవి ప్రకాష్, జిల్లా మునిసిపల్ విభాగం కన్వీనర్ ఇ. సుధాకర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు శివ శంకర్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కడప**

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా సహాధ్యక్షులు రవికుమార్, ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఏజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగన్న, లింగారెడ్డి, రామకేశవ, సుబ్బారెడ్డి, బత్తుల చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, సూర్యకుమార్, పోతురాజు చంద్రశేఖర్, శ్రీకాంత్, శివశంకర్, అనిల్ కుమార్, మస్తానయ్య, బాబు నాయక్, సూర్య కుమార్, రంగ నాయకులు, శేషగిరిరావు, లక్ష్మీనారాయణ, నాగన్న, చెన్నయ్య, ప్రకాష్ బాబు, అబ్దుల్ ఘని, కరీముల్లా, హిఫాజతుల్లా తదితరులు పాల్గొన్నారు.

**నంద్యాల**

యుటిఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు పీవీ ప్రసాద్, జె.సుధాకర్, రామ్మోహన్, రామకృష్ణుడు, కాసిం, నరసింహా రెడ్డి, అరవిందు కుమార్,గోపాల్,రమణ, రామకృష్ణారెడ్డి, ప్రేమకాంత్, బాలస్వామి, శికామణి జాన్సన్, శివశంకర్, వెంక టేశ్వర్లు పాల్గొన్నారు.

**కర్నూలు**

యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు యుఆర్ఎ రవికుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి బి నవీన్‌పాటి, జిల్లా సహాధ్యక్షుడు హేమంత్ కుమార్, జిల్లా కార్యదర్శులు ఇబ్రహీం, బాబు, జిల్లా నాయకులు బీడీ సుధీర్ రాజు, సర్వేశ్వర్ రెడ్డి, హనుమంతు, కిషోర్, షఫీవుల్లా, కాంతారావు, రాముడు, సురేష్ పాల్గొన్నారు.

**అనంతపురం**

యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, జిల్లా సహాధ్యక్షురాలు సరళ, జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు నాగేంద్ర, శ్రీనివాసులు, ఆదిశేషయ్య, సుభాషిని, శ్రీకాంత్, దస్తగిరి, నాగేంద్ర పాల్గొన్నారు.

**శ్రీసత్యసాయి**

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్,గౌరవాధ్యక్షులు భూతన్న సహాధ్యక్షులు జి.హెచ్. బాబు కోశాధికారి డి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు తహీర్ వలి, లక్ష్మి నారాయణ, శివ శంకర్, క్రిష్టప్ప, రామాంజనేయులు, మాలింగప్ప, రామాంజి నేయులు నబి, రాజ గోపాల్, గోవిందప్ప, రవీంద్రా రెడ్డి, బాబు,మధు సూదన్, రెడ్డి రాజేష్ బాబు, సాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ వార్తలు

### శ్రీకాకుళం

**సోంపేట :** యుటిఎఫ్ 525 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగష్టు 10న సోంపేట ప్రభుత్వ ఆసుపత్రి, హరిపురం వద్ద యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబూరావు పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా యుటిఎఫ్ పనిచేస్తోందన్నారు. ప్రభుత్వాల చర్యలు ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించే దిశగా ఉండాలన్నారు. ప్రభుత్వాలు విద్యారంగాన్ని ప్రయోగశాలగా చూడ కూడదన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యా విధానాలు మార్చకూడదన్నారు. సమాజానికి ఉపయోగపడే విద్యను విద్యా విధానాలను రూపొందించాలన్నారు. విద్యా సంస్కరణలు బడుగు, బలహీన వర్గాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎం.మురళీప్రకాష్, సాప కూర్మారావు,




గోరకల దొరబాబు, పి.కుమారస్వామి, జి.ప్రకాశరావు, ఎల్. రవికుమార్, పి. హేమచంద్రరావు, మురళీనాయక్, రమేష్, జగదీష్ బడిత్య, సోమేశ్వరరావు, కొండలరావు, మాధవరావు, సోమనాథ్ పాల్గొన్నారు.

**పలాస :** విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి యుటిఎఫ్ చిత్తశుద్ధిగా పనిచేస్తుందని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కంచరాన రమేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆగష్టు 10న యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించారు. ముందుగా యుటిఎఫ్ పతాకావిష్కరణ మండలశాఖ గౌరవాధ్యక్షులు కె. ప్రసాదరావు ఎగురవేశారు. సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, ఈ ఇప్పటివరకు ఉపాధ్యాయులు సాధించుకున్న హక్కులు, రాయితీలను నిలబట్టుకునేందుకు సైతం పోరాటం చేయాలన్నారు. యుటిఎఫ్ జిల్లా ఎకడమిక్ సెల్ కన్వీనర్ ఎల్ వెంకటాచలం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు పాటుపడాలన్నారు. తాము పనిచేసే పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రమణ, టి. అప్పారావు, ఎం.సంతోష్, వజ్రపుకొత్తూరు మండల శాఖ అధ్యక్షులు సిహెచ్.ధర్మారావు, కంచరాన జయరాం, యుటిఎఫ్ యుటిఎఫ్ నాయకులు కె. రవీంద్ర, కె.వి.ఎస్.ప్రసాదరావు, డి. శరత్, మన్మథరావు పాల్గొన్నారు.

**నందిగాం:** నందిగాంలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షులు కె.కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి వై.గణపతి, గౌరవాధ్యక్షులు కె.ధర్మారావు, జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు పాల్గొన్నారు.

**టెక్కలి:** ఉపాధ్యాయ ఉద్యమ పోరాటాన్ని స్ఫూర్తిగా మండల ప్రధాన కార్యదర్శి వై.గణపతి, గౌరవాధ్యక్షులు కె.ధర్మారావు, జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు పాల్గొన్నారు. తీసుకొని యుటిఎఫ్ ఆవిర్భావించిందని సీయర్ నాయకులు పాలవలస ధర్మారావు, కుప్పిలి కామేశ్వరరావు అన్నారు. యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆగష్టు 10న స్థానిక ఇందిరాగాంధీ కూడలి వద్ద పథకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మారం కుమార స్వామి, అధ్యక్ష, కార్యదర్శులు పడాల గణపతిరావు, తమ్మినేని వైకుంఠ రావు, దొంకన పాపారావు, బాలక శంకరరావు, సత్య నారాయణ, రాము, విజయ్కుమార్, లక్ష్మణరావు, సిహెచ్. శ్రీనివాస రావు పాల్గొన్నారు.

### పార్వతీపురం మన్యం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటమే ధ్యేయమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్ రావు చెప్పారు. యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆగష్టు 10న స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 52 ఏళ్లుగా యుటిఎఫ్ ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేసిందని చెప్పారు. యుటిఎఫ్ జెండా కింద ఉన్న ఉపాధ్యాయులకు మెరుగైన ఆర్థిక, సామాజిక స్థాయి సాధించినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యారంగం అనేక సవాళ్లు ఎదుర్కొంటుందని, ఉపాధ్యాయులు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎన్.శ్రీనివాసరావు, గోవిందమ్మ, మండల నాయకులు జగన్నాథం, పోలినాయుడు, టి.శ్రీను, హేమ సుందర్ పాల్గొన్నారు.

**వీరఘట్టం :** స్థానిక కోమటి వీధి మోడల్ ప్రైమరీ పాఠశాల ఆవరణలో ఆదివారం యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు, గౌరవాధ్యక్షులు ఎ.స్వామిబాబు యుటిఎఫ్ జెండాను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. పైడిరాజు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.దుర్గాప్రసాద్, కె.గోవిందరావు, ఎం.ముకుందరావు, ఎ.చంద్రమౌళి, గోవిందరావు, తదితరులు, పాల్గొన్నారు.

### విజయనగరం

స్థానిక జెడ్పి కార్యాలయ ప్రాంగణంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆగష్టు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా యుటిఎఫ్ పతాకాన్ని రాష్ట్ర నాయకులు డి.రాము ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ తిరుపతి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ

కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జెఆర్సి పట్నాయక్, జిల్లా కార్యదర్శులు కె.ప్రసాదరావు, ఆర్‌వి సూర్యారావు, జి.రాజారావు, ఎన్.సత్యనారాయణ, ఎ.శంకర్రావు, మున్సిపాలిటీ సబ్ కమిటీ కన్వీనర్ ఎస్.వెంకట్రావు, జిల్లా అకడమిక్ కన్వీనర్ జి.గంగాధర్ రావు, జిల్లా నాయకులు జి నిర్మల పాల్గొన్నారు.

**అనకాపల్లి**

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే యుటిఎఫ్ ధ్యేయమని పునరుద్ఘాటించారు. ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ అన్నారు. ఆగష్టు 10న యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు ఇ. ఎల్లయ్య బాబు యుటిఎఫ్ పతకావిష్కరణ చేసారు.

ఈ సందర్భంగా చినబ్బాయ్ మాట్లాడుతూ 51ఏళ్లుగా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా యుటిఎఫ్ పనిచేస్తోందన్నారు. ప్రభుత్వాల చర్యలు ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించే దిశగా ఉండాలన్నారు. విద్యారంగాన్ని ప్రయోగశాలగా ప్రభుత్వాలు చూడకూడదన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యా విధానాలు మార్చకూడదన్నారు. సమాజానికి ఉపయోగపడే విద్యను విద్యావిధానాలను రూపొందించాలన్నారు. ప్రపంచమంతా శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో, భారతీయ విద్య కూడా పురోభివృద్ధి చెందాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగమించే దిశగా విద్యావిధానాలు ఉండాలన్నారు. మూఢ నమ్మకాలను, కులతత్వాన్ని, ప్రాంతీయతత్వాన్ని, మతతత్వాన్ని విడనాడే దిశగా విద్యాసంస్కరణలు ఉండాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు సాంకేతిక విద్య, వైద్య విద్య అందని ద్రాక్షగా మారాయని, పేద ప్రజలు కూడా ఇలాంటి ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రొంగలి అక్కునాయుడు, జిల్లా కార్యదర్శి జివిఎస్ ప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్ ఎల్లయ్య బాబు, సీనియర్ యుటిఎఫ్ నాయకులు మామిడి బాబురావు, రవి, బండారు శంకర్, ఎంకే శ్రీకాంత్, రాము, వెంకటరమణ, ఆశ పాల్గొన్నారు.

**పాడేరు**

**అనంతగిరి:** యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి విశాఖ జిల్లా పూర్వ సహాధ్యక్షులు శెట్టి రాంబాబు అధ్యక్షతన మండలంలోని శివలింగపురం మండల పరిషత్ పాఠశాల వద్ద ఆగష్టు 10 పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లురి జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి పుడిగి దేముడు, రాంబాబులు మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే యుటిఎఫ్ ధ్యేయం అని పునరుద్ఘాటించారు. ప్రపంచమంతా శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో, భారతీయ విద్య కూడా పురోభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ కార్యదర్శి నరజీ. మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు సోమెల, గంగరాజు, యుటిఎఫ్ మహిళా నాయకురాలు కెవివి ఉషారాణి, జిల్లా కౌన్సిలర్ నారాయణ రావు, సీనియర్ నాయకులు పుడిగి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**ముంచింగిపుట్టు:** మండల కేంద్రంలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం మండల అధ్యక్షుడు సమరెడ్డి రాజు, సీనియర్ నాయకులు, పూర్వ ప్రధాన కార్యదర్శి ఎన్ సిద్దేశ్వరరావు చేతుల మీదుగా పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ సీనియర్ నాయకు కిముదు. సూర్యనారాయణ, పుండరీ, త్రినాథం, గోవింద్, రఘుమణి, శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి యుటిఎఫ్ పాటుపడుతుందన్నారు. జిల్లా కార్యదర్శి ధర్మారావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులపై పని ఒత్తిడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేట్ అధ్యక్షులు చిట్టపులి త్రినాధం, ప్రధాన కార్యదర్శి సీసా గోపి, కార్యవర్గ సభ్యులు అరిసెల, గణపతి, ఏ. వీరన్న, ధనుపతి, యమ్.గణేష్ కుమార్, పి. లింగన్న తదితరులు పాల్గొన్నారు.

**గంగవరం :** ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణకు 51 ఏళ్లుగా యుటిఎఫ్ అవిశ్రాంత పోరాటం, కృషి చేసిందని యూనియన్ మండల అధ్యక్షులు సిహెచ్. రాంబాబు దొర అన్నారు. యుటిఎఫ్ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంఆర్సి సమీపంలో యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ మండల శాఖ సహధ్యక్షులు కారం బొజ్జిదొర ఆధ్వర్యంలో స్థానిక పిహెచ్సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు ఎల్. రుక్మిణి దేవి, జిల్లా కౌన్సిలర్ సిహెచ్. రామకృష్ణా రెడ్డి, సభ్యులు ఎ రాంబాబు, సిహెచ్. సత్యనారాయణ దొర, ఆర్. వెంకటేశ్వరరావు, రెడ్డి పాల్గొన్నారు.

**అడ్డతీగల :** స్థానిక మండల కేంద్రంలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూనియన్ జెండాను పి.అప్పారావు, ఎస్.నాగన్న దొర ఆవిష్కరించార. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సభ్యులందరూ అధ్యయనం, అధ్యాపనం స్పృహకు నిరంతరం సామాజిక కట్టుబడి హక్కుల సాధనకు, విద్యారంగం పరిరక్షణకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో రాఘవులు, -జగదీష్, చిన్నారావు, గాంధీ రెడ్డి, అప్పా రావు, నాగన్న దొర, పోలయ్య, వెంకటేశ్వరరావు, రమణమ్మ, గంగాభవాని, మల్లేశ్వరి, శ్రీనివాస్, తమన్న దొర పాల్గొన్నారు.

**కూనవరం:** యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో టేకుల బోరులో యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. యూనియన్ జెండాను యుటిఎఫ్. మహిళా సబ్ కమిటీ కన్వీనర్ కట్టం. కుమారి ఆవిష్కరించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన యూనియన్ ఆడిట్ జిల్లాకమిటీ సభ్యులు యు. వెంకటనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సి, నిర్వహించాలని కోరారు. ఇటీవల అరకు సభలో జిఒ3ను మేమే తెచ్చామచి గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆ జిఒ ప్రయోజనాలు పునరుద్ధరణకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు, ఇతర ప్రయోజనాల సాధనకు యుటిఎఫ్ పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందన్నారు.

**కాకినాడ**

యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాలను ఆదివారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. 51 ఏళ్ల యుటిఎఫ్ ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు చేపట్టినట్టు పలువురు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పతాకాలను ఆవిష్కరించారు.

**రౌతులపూడి** మండల కేంద్రమైన రైతులపూడిలని ఎంఆర్సి కార్యాలయ ఆవరణలో యుటిఎఫ్ నేతలు ఆర్వీఆర్.మూర్తి, కొరుప్రోలు హరిబాబు, నాగరాజు, తదితరుల ఆధ్వర్యంలో యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు.

**యు.కొత్తపల్లి** యుటిఎఫ్ మండల అధ్యక్షుడు గీసాల రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శ్రీనివాస్, వీరబాబు, జోకా ప్రసాద్ పాల్గొన్నారు.

**గొల్లప్రోలు** ఉపాధ్యాయ ఉద్యమంలో యుటిఎఫ్ పోషించిన పాత్ర మరుగు లేనిదని యుటిఎఫ్ సీనియర్ నాయకులు దాడి పద్మనాభం తెలిపారు. మెయిన్ రోడ్డులోని నెంబర్ వన్ పాఠశాలలో యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అనిశెట్టి సీతారామరాజు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.ఈశ్వరరావు, ఎంవి.సత్యనారాయణ, కాళ్ల ప్రసాద్, గొల్లపల్లి సూర్యనారాయణమూర్తి, వానపల్లి విజయ శంకర్, దాసం శ్రీను, బి. నాగబాబు, పలక సత్యనారాయణ, దాసం గోవిందరాజు పాల్గొన్నారు.

**డా॥బిఆర్. అంబేద్కర్ కోనసీమ**

యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు జెండాలను ఆవిష్కరించారు.

**అమలాపురం:** యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమలాపురం యుటిఎఫ్ జిల్లా కార్యాల యం నందు యుటిఎఫ్ జెండాని యుటిఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జివి.రమణ ఎగుర వేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంఎల్సి, జెఎసి నాయకులు ఐవి మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన యుటిఎఫ్ తన పోరాట పంథాల ద్వారా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఎన్నో హక్కులు, రాయితీలు సాధించటంలో కీలకపాత్ర పోషించిందని అన్నారు. నేడు ప్రభుత్వాలు యాప్పు, ఇతర బోధ నేతర పనులతో విద్యార్థుల యొక్క బోధన సమయాన్ని హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు బోధ నేతరా పనులు తగ్గించి పాఠశాలలో విద్యార్థులకు చక్కని విద్యను అందించే వాతావరణం కల్పించా లన్నారు. యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పివిఆర్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన డిఎలను వెంటనే ప్రకటించాలని వారికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించా లని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెన్నాడ శ్రీనివాస్, ఐవి దుర్గాప్రసాద్, కె.శ్రీనివాస్, చంద్రకళ, సీనియర్ -నాయకులు దంగుడు బియ్యం శ్రీరామమూర్తి, గుబ్బల గోపాలకృష్ణ, రూరల్ అధ్యక్షులు చంద్రరావు ప్రధాన కార్యదర్శి కెఎన్వి.గౌడ్, కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్వర్లు, బిఎన్. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మామిడికుదురు:** మండల రిసోర్స్ సెంటర్ వద్ద యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు కుడుపూడి సత్యనారాయణ ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంఇఒ లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా హాజరై సందేశాన్ని ఇచ్చారు జిల్లా కోశాధికారి సిహెచ్. కేశవరావు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవశ్యకతను వివరించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే పోరాట కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మండల శాఖ అధ్యక్షులు జి.నాగేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి. పెద్దిరాజు నాయకత్వం వహించగా, సీనియర్ నాయకులు ఆర్. నాగేశ్వరావు, వై.నాగేశ్వరరావు, మొహిద్దీన్, కె.అరుణ జ్యోతి, ఎన్ వరలక్ష్మి, ఆర్.శ్రీనివాసరావు, వైఎస్ ఆర్వి అప్పారావు, రామ్‌కుమార్, అరవ సుబ్రహ్మణ్యం, అప్పన కొండయ్య, పిఎస్ సాయిబాబు, సూరిమేని శ్రీనివాస్, కెవి వి.సత్యనారాయణ హాజరయ్యారు.

**ఆలమూరు:** యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రంలో యుటిఎఫ్ హెూంనందు యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా నేతలంతా యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించి, ఉద్యమ నినాదాలు చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బొంతు లోకేష్, సీనియర్ నాయకులు వైవివి.రమణ, పివివి జిఎస్ఎన్. మూర్తి, దాసరి నాగేశ్వరరావు, నాగులకొండ శ్రీనివాసరావు, ఈదర రమేష్, రిటైర్ ఉపాధ్యాయులు సుధాకరరావు పాల్గొన్నారు.

**ఆత్రేయపురం:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో యుటిఎఫ్ ఆవిర్భావాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా యుటిఎఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ కొప్పిశెట్టి శ్రీనివాస్ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు టి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి సిహెచ్.సుధాకర బాబు, గౌరవ అధ్యక్షులు సరిదే ప్రసాద్, కోశాధికారి కడలి ప్రసాద్, సహాధ్యక్షురాలు డిడి లక్ష్మీదేవి, జిల్లా కౌన్సిలర్లు చిప్పాడ సత్యనారాయణ, సిహెచ్విఎల్కె.దుర్గ, కార్యవర్గ సభ్యులు కారింకి ప్రసాద్, సానబోయిన సాయిరాం, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**అయినవిల్లి:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ వార్షికోత్సవాన్ని మండల యుటిఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ ఉపా ధ్యాయులు పివి. సూర్య నారాయణమూర్తి ఆవిష్కరించారు. అనంతరం మాట్లా డుతూ యుటిఎఫ్ సభ్యత్వం లక్ష దాటి రాష్ట్రం లోనే అతిపెద్ద ఏకైక సంఘంగా నిలిచి చరిత్ర సృష్టించింద న్నారు. అనంతరం ఫోన్ డైరీని ఆవిష్కరించి ఉపాధ్యా యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలశాఖ గౌరవఅధ్యక్షులు జి. సాయి శ్రీనివాస్,

అధ్యక్షులు టి.బి. ఈశ్వరరావు, సెక్రటరీ బి సందీప్ జిల్లా కార్యదర్శి పి. మురు గేశ్వరరావు, సంక్షేమ పథకం డైరెక్టర్ బి.శ్రీని వాసరావు, జి. గంగాద్రిరావు, జి.బంగార్రాజు,కిరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

**కపిలేశ్వరపురం:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్లు డివి.రాఘవులు, సిహెచ్ వివి.సత్యనారాయణమూర్తి, కెవి. రమణ, మండల అధ్యక్షులు జె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఐ.సూరిబాబు, కోశాధికారి జివి. భీమేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్ ఎస్ సత్యనారాయణమూర్తి, ఆఫీస్ బేరర్స్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి

యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల యుటిఎఫ్ పతకాలను ఆవిష్కరించారు. యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**రాజమహేంద్రవరం :** రాజమహేంద్రవరం యుటిఎఫ్ హోమ్ వద్ద యుటిఎఫ్ 52 ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు విజయగౌరి పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. యుటిఎఫ్ ఆవిర్భావం, చేసిన పోరాటాలు, సాధించిన విజయాలు వంటి వాటిని వివరించారు. యుటిఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**కడియం:** యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం యూనియర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. అబ్బాయి, వి. శాస్త్రి అధ్యక్షతన జరిగింది. సీనియర్ నాయకులు ఆరివి.రమణ యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. శాస్త్రి మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడుతూ, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిలుకూరి శ్రీనివాసరావు, నాయకులు గోపాలకష్ణ, పి.నాగేశ్వరరావు, దొరబాబు, ఆనంద విజయ్కుమార్, అమ్మాజీ, స్వర్ణ, బ్యూలారత్నం తదితరులు పాల్గొన్నారు.

**పెరవలి :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల-2లో నిర్వహించిన యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవంలో సీనియర్ నాయకులు నల్ల వెంకటేశ్వరరావు యటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వి.వెంకటరమణ మాట్లాడారు. యుటిఎఫ్ ప్రస్థానంలో అవిశ్రాంత పోరాటాలు సాగించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ ఎం.శేఖర్రాజు, అసోసియేట్ అధ్యక్షుడు కె.మహేశ్వరరావు, కోశాధికారి ఏలూరి. గణపతి తదితరులు పాల్గొన్నారు.

**చాగల్లు :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జెఆర్బిలో యుటిఎఫ్ సీనియర్ నాయకురాలు సత్యవాణి, యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస మూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు బి.రవికుమార్, అసోసియేట్ మహిళా అధ్యక్షురాలు ఆర్కి ప్రియదర్శిని, కోశాధికారి వై.నాగరాజు, ప్రధాన కార్యదర్శి పట్టా రవివర్మ, సీనియర్ నాయకులు టి.నారాయణరావు, ఎస్ కె. కరీం తదితరులు పాల్గొన్నారు.

**నల్లజర్ల :** నల్లజర్ల బస్టాండ్ వద్ద యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ఎం. అలీసాహెబ్, మండల పూర్వపు ట్రెజరర్ ఆలమూరు శ్రీహరి యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ఎస్. మనోహరక్కుమార్, మండల గౌరవాధ్యక్షులు పివి. అప్పారావు, అధ్యక్షులు ఎస్ ఎఫ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి బండి కిషోర్, మహిళా అధ్యక్షురాలు కె. కృష్ణవేణి, అసోసియేట్ అధ్యక్షులు టి. నాగేశ్వరరావు, పూర్వపు మండల ప్రధాన కార్యదర్శి పి.మురళీధర రావు. ఎల్.నాగరాజు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అమరులు అప్పారి వెంకటస్వామి. రామిరెడ్డి, ఎస్ఆర్ పోలిశెట్టి స్ఫూర్తితో ఉద్యమాలు సాగించాలని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్సి బొర్రా గోపీమూర్తి అన్నారు. భీమవరంలో యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుక ఆగష్టు 10 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పతాకాన్ని ఎంఎల్సి బి. గోపీమూర్తి ఎగరవేసి మాట్లాడారు.

1974 ఆగస్టు 10న యుటిఎఫ్ ఆవిర్భావం జరిగిందన్నారు. ఎంతోమంది. అమరులు సంఘాన్ని బలపరచడంలో విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ముఖ్యంగా అన్ని సంఘాలలో మొనగాడు - సంఘంగా తీర్చిదిద్దటంలో అమరులు చేసిన త్యాగాలు మరువలేని వన్నారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఎన్నో రకాల ప్రయోజనాలు సాధించారన్నారు. ప్రస్తుతం ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ విద్యా పరిరక్షణకు పాటుపడాలన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్. విజయరామరాజు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షులు సిహెచ్ ప్రసాద్రావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణం రాజు, సిహెచ్.కుమార్ బాబ్జీ, డి.యేసం బాబు, జిల్లా కౌన్సిలర్ బితివికి రాజ్యలక్ష్మి, ఆడిట్ మెంబర్ జి. అబ్రహం, పాలకోడేరు మండల అధ్యక్షులు పివి.రమణ రాజు, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు, కాళ్ల మండల అధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి శంకర్ రావు, భీమవరం పట్టణ అధ్యక్షులు కె.మల్లేశ్వర రావు, భీమవరం రూరల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహయ్య నాగ బాబు, గణపవరం మండల ప్రధాన కార్యదర్శి జి.భవాని ప్రసాద్ పాల్గొన్నారు.

**నరసాపురం :** యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం యుటిఎఫ్ నాయకులు యుటిఎఫ్ భవనం వద్ద జరిగిన కార్యక్రమంలో సంఘం జెండాను సీనియర్ నాయకులు వై స్వామి నాయుడు. పూర్వపు జిల్లా అధ్యక్షులు ఎం. మార్కండేయులు

ఆవిష్క సమావేశంలో రించారు. ముందుగా అమరులైన ఉద్యమ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. జిల్లా ఆడిట్ సభ్యులు జివిఎస్ ఎస్‌ఆర్.స్వామి, నరసాపురం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్‌వి. సత్యన్నారాయణ, ఎస్. అజయ్ కుమార్, మండల శాఖ గౌరవ అధ్యక్షులు పి. శాంసన్, మండల సహాధ్యక్షులు ఎస్. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

**గణపవరం :** యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆగష్టు 10న యుటిఎఫ్ గణపవరం మండల కమిటీ ఆధ్వర్యాన సరిపల్లి రెండవ పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు బి.రమేష్ ప్రధాన కార్యదర్శి భవానీప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎస్. రత్నంరాజు, నాయకులు శర్మ మద్దాల వెంకటేశ్వరావు, మూలా చిన్న ఏసు పాల్గొన్నారు.

**వీరవాసరం :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ. ఫెడరేషన్ 62వ ఆవిర్భావ దినోత్సవ వేడుక ఆగష్టు 10న వీరవాసరం యుటిఎఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జివివి.రామానుజరావు పతకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక అవసరంగా 1974లో ఏర్పడిన సంఘం ఈరోజు అనేక మంది నాయకులను తయారు చేసి విలువలకు, సామాజిక న్యాయానికి అండగా నిలుస్తుందన్నారు. అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తూ ఉపాధ్యాయులు.. అధికారుల మన్ననలను పొందుతూ పెద్ద సంఘంగా ఎదిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరక్షులు ఎస్. ప్రసాదబాబు, ప్రధాన కార్యదర్శి ముద్రగళ శ్రీనివాసరావు, డి.పుల్లారావు. కె. నాగమునేశ్వరావు. బి.అచ్చియ్య, త్రిమూర్తులు, ఎన్.దుర్గారావు, ఎస్. శ్రీరాంచంద్రమధార్తి ఆది సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఏలూరు

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) పోరాట యోధుల త్యాగాల బాటలో, అలుపెరుగని పోరాటాలతో 52 వసంతాలు పూర్తి చేసుకుందని సంఘం జిల్లా కోశాధికారి రంగమోహన్ అన్నారు. యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆగష్టు 10న స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయ ఆవరణలో సంఘ పతాకాన్ని సీనియర్ నాయకులు తేరా ప్రసాద్ ఆవిష్కరించారు. యుటిఎఫ్ గేయాలను ఉపాధ్యాయ కళాకారులు ఆలపించారు. ఈ సందర్భంగా రంగమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ హక్కులు కాపాడటంలో రాజీలేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర కలిగిన సంఘంగా యుటిఎఫ్ ఉందన్నారు. ఉపాధ్యాయ హక్కులు కాపాడటంతో పాటు విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటు పడుతుందన్నారు. ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో పోరాటాల్లో రాటుతేలిన ఉద్యమ అభ్యర్థులను నిలబెట్టి, అధికార ప్రతిపక్ష పార్టీలను కాదని, ఉద్యమ అభ్యర్థులను గెలిపించిన వీరోచిత ఉద్యమ వారసత్వం యుటిఎఫ్కు ఉందన్నారు. నీతి నిజాయితీలతో ఉపాధ్యాయులకు జవాబుదారీగా పనిచేయడం వల్లే ఐదు దశాబ్దాల ఉద్యమ పయనం సాధ్యమైందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ హక్కుల కోసం రానున్న కాలంలో పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. సంఘం జిల్లా సహాధ్యక్షురాలు సుధారాణి మాట్లాడుతూ పటిష్టమైన ఉద్యమ నిర్మాణం చేసిన మహనీయుల ఆశయబాటలో ఉపాధ్యా యులు పయనించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బంటు మోహన్, జిల్లా కార్యదర్శులు కమలకుమార్, అంజనాదేవి, జిల్లా కౌన్సిలర్లు కెవి.అప్పారావు, మరీదు లక్ష్మణ్, జిల్లా మీడియా కన్వీనర్ ఎండి. జిక్రియా, జిల్లా, మండలాల నాయుకులు పాల్గొన్నారు.

**ఉంగుటూరు :** యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నారాయణపురం జెడ్‌పి హైస్కూలులో ఆగష్టు 10న ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి గత 51 యుటిఎఫ్ ప్రస్థానంలో అవిశ్రాంత పోరాటాలు చేసి అసాధారణ విజయాలు సాధించారు. ఆవిర్భావం నుంచి నేటి వరకు క్రమశిక్షణకు మారుపేరుగా, అవినీతిపై రాజీ లేని వైఖరితో సమస్యల సాధనలో పోరాట మార్గంలో పయనిస్తున్నారు. యుటిఎఫ్ సభ్యులకు, కార్యకర్తలకు, నాయకత్వానికి ఉద్యమ జేజేలు తెలియ జేస్తూ యుటిఎఫ్ ఉంగుటూరు సీనియర్ నాయకులు ఉప్పిలి వెంకటేశ్వరరావుచే పతాకావిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వునుముల రాంబాబు ప్రధాన కార్యదర్శి దాకిజోగినాయుడు, ఊట ఆనందకుమార్, పచ్చమట్ల రవీంద్రవర్మ, నారాయణపురం క్లస్టర్ ఛైర్మన్ తోట పోతురాజు, ఆడిట్ కన్వీనర్ టి.శ్రీధర్, సీనియర్ నాయకులు బాలకృష్ణ, హరికృష్ణ, లక్ష్మీనారాయణ, ఉపేంద్ర, నాగేశ్వరరావు, చదలవాడ సురేష్కుమార్ పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్

**విస్సన్నపేట:** ఉపాధ్యాయ ఉద్యమాల దిక్సూచిగా నిలిచిన యుటిఎఫ్ను మరింత బలోపేతం చేయాలని యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ అన్నారు. విస్సన్నపేట యుటిఎఫ్ భవన్లో ఆదివారం యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చంటిబాబు మాట్లాడుతూ యుటిఎఫ్ నిరంతర పోరాటాల ద్వారా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎ.మురళీకృష్ణ, పి.రామకృష్ణారెడ్డి, కే రాజశేఖర్, వి.రవి, ఈ. నాగేశ్వరరావు, సిహెచ్.లక్ష్మయ్య, వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గుంటూరు

యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని సంఘం జిల్లా కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.జోజయ్య యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.

జిల్లా సహాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జోజయ్య మాట్లాడుతూ నిజాయితీకి, త్యాగానికి

యుటిఎఫ్ ప్రతీక అన్నారు. సంఘాన్ని బలోపేతం చేసుకోవటం ద్వారానే సమస్యలు సులభంగా పరిష్కారం అవుతాయన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ సంస్కరణల రూపకల్పనలో అకడమిక్ అంశాలతో పాటు, ఉపాధ్యాయుల కృషి సమాజ భాగస్వామ్యంలో రావలసిన మార్పులపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వ విద్యారంగానికి నష్టం కలిగే విధంగా సంస్కరణలు ఉండకూడదని ప్రభుత్వానికి హితవు పలికారు. ప్రస్తుత సంస్కరణలు విద్యారంగాన్ని తిరోగమనంలో నడిపిస్తున్నాయని, ఫలితంగా ప్రభుత్వ బడులు మూత పడే పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడంలో ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఒకే లక్ష్యంతో పనిచేయాలని కోరారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు జి. ప్రభుదాస్ చెన్నుపాటి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిపిఎస్ కన్వీనర్ సిహెచ్. ఆదినారాయణ, ఎండి. షకీలాబేగం, కె.రంగారావు, బి. ప్రసాదు ఆడిట్ కమిటీ సభ్యులు కె.ప్రేమ్కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ బి. ఆదిలక్ష్మి కార్యకర్తలు పాల్గొన్నారు.

**మంగళగిరి:** యుటిఎఫ్ మంగళగిరి ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో ఆగష్టు 10న యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం నిమ్మగడ్డ రామ్మోహన్ రావు విగ్రహం వద్దగల యుటిఎఫ్ స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ పతాకావిష్కరణను యుటిఎఫ్ మంగళగిరి ప్రాంతీయ శాఖల సీనియర్ నాయకులు డి. మాలకొండయ్య ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి ఆంజనేయులు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అడివి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జి అచ్యుతరావు, తాతి రెడ్డి, సిహెచ్ రాధాకృష్ణ, మండల బాధ్యులు టి భాస్కర రావు, ఏ కోటేశ్వరరావు, యు ఏడుకొండలు, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

**పల్నాడు**

**వినుకొండ :** యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కోశాధికారి ఎం.రవిబాబు అధ్యక్షతన ఆగష్టు 10న నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు జి. నాగేంద్రుడు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ డివి. లింగయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఆర్. అజయ్ కుమార్, జిల్లా కోశాధికారి ఎం. రవిబాబు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను కాపాడుకోవాలంటే యుటిఎఫ్ కార్యకర్తగా పాఠశాల సమయం ముగిసిన తర్వాతా విద్యార్థులకు అదనపు సమయాన్ని కేటాయించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు పి.ఎ. జిలాని, ఇ. వెంకటరెడ్డి, బి. రామునాయక్, బి.ప్రకాష్రావు, సిహెచ్. తిరుపతిరెడ్డి, బి. భాస్కరరావు, జి. నాగేశ్వరరావు, జి.ప్రసాదు, సురేష్, రవికుమార్, రాజ్కుమార్, శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, కోటేశ్వరరావు, గోవింద్ నాయక్, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, సీతయ్య, వెంకటప్పయ్య పాల్గొన్నారు.

**బాపట్ల**

**కర్లపాలెం :** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుట, సామాజిక స్పృహ కలిగించుట యుటిఎఫ్ లక్ష్యమని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. యుటిఎఫ్ 52వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద యుటిఎఫ్ జెండా ఎగురవేశారు. యుటిఎఫ్ అధ్యక్షులు బివి శ్రీనివాస్, వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా పనిచేస్తున్న అతి పెద్ద ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రతినిధులు బి భాను ప్రకాష్, డి శ్రీనివాసరెడ్డి, పి బాబుజిరెడ్డి, సతీష్, డి యేసురాజు, ఎ శ్రీనివాస రెడ్డి, బి రాజేష్, విశ్రాంతి ఉపాధ్యాయులు సిహెచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

**నెల్లూరు**

నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం యుటిఎప్ జిల్లా కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి అసోసియేటివ్ అధ్యక్షులు ఎం.సి అచ్చయ్య అధ్యక్షతన వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా యుటిఎప్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి కె.పరంధాయ్యలు హాజరై మాట్లాడారు. యుటిఎప్ జిల్లా కోశాధికారి ఏ.మురళీధర రావు, జిల్లా కార్యదర్శులు ఎన్ సురేంద్ర, కె. అనీల్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.మధుసూధన్రావు, ఆర్ శ్రీనివాసులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

**కావలి :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్) 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆగష్టు కావలి యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో సీనియర్ నాయకులు షేక్ షాన్జీ యుటిఎఫ్ జెండా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎప్ జిల్లా కార్యదర్శులు ఐ.హెచ్.ఎల్. ప్రసాద్, బెల్లం మాధవరావు, సీనియర్ యు.టి.యఫ్ నాయకులు మరియు రిటైర్డ్ హెడ్ మాస్టర్ షరాబు సత్యనారాయణ, ఆకుల రమణయ్య, షేక్.గౌస్ భాషా, కావలి డివిజన్ లోని అన్నీ మండలాల జిల్లా కౌన్సిలర్స్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండలాల బాధ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యుటిఎఫ్. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్. నాయకులు ఎస్.రమణయ్య మరియు వారి మిత్రబృందం యుటిఎఫ్ గీతాలు ఆలపించి, అమరవీరులకు అంజలి ఘటించి, వారికీ ఘనంగా నివాళు లర్పించారు.

**తిరుపతి**

**పుత్తూరు టౌన్:** యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పుత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో ఆదివారం ఉదయం తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు గీతమ్మ, సీనియర్ నాయకులు వేణుగోపాల్, మురళి, తుంబురు

బాలాజీ, కరవాటి బాలాజీ, పుత్తూరు మండల నాయకులు ఎఫ్ డబ్ల్యూ ఎస్ డైరెక్టర్ విజయనాగు, యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎస్ కన్వీనర్ నరేష్, మునిరత్నం, పి.చంద్రశేఖర్, ఎం.చంద్రశేఖర్, నాగరత్నం, మునెయ్య, నారాయణ వనం మండల నాయకులు మునిరత్నం, ప్రతాప్, పిచ్చాటూరు నాయకులు మదన్ మోహన్, కరవాటి బాలాజీ, ప్రకాష్, సుందరం తదితరులు పాల్గొన్నారు.

**రామచంద్రపురం (చంద్రగిరి):** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం చంద్రగిరిలో యుటిఎఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆగష్టు 10న చంద్రగిరి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ముందు యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు రామిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం యుటిఎఫ్ పోరాటాలు చేసి పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి ధనంజయ, ఉపాధ్యక్షులు హరికుమార్, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, కోశాధికారి చెంచయ్య, శ్రీరాములు, హరిప్రసాద్, కృష్ణమూర్తి రెడ్డి, సిద్దయ్య, రాజేంద్ర, దేవేంద్ర రెడ్డి, ఉత్తన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు

ఉపాధ్యాయ హక్కుల కోసం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) విరామం లేని పోరాటాన్ని సాగిస్తోందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ నాయుడు, జిల్లా కార్యదర్శి ఏకాంబరం తెలిపారు. ఆగష్టు 10న యుటిఎఫ్ 52వ దినోత్సవాన్ని పురస్కరించుకుని యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 51 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగని పోరాటాన్ని నిర్వహిస్తున్న సంఘంగా ఉపాధ్యాయుల మన్ననలను పొందిన ఏకైక సంఘం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) అని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ప్రభాకర్ జనార్ధన్, అరుణ, శివప్రసాద్, పలువురు ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

**యాదమరి:** యుటిఎఫ్ దినోత్సవం ఆగష్టు 10న ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు సునందన్ రెడ్డి, పాండియన్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి పంటపల్లి సురేష్ మాట్లా డుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ ఎప్పుడూ ముందుంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు రెహనా బేగం, జిల్లా కార్యదర్శి సురేష్, మండల గౌరవ అధ్యక్షులు ఎంఎన్ శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి సర్దార్, మండల ఆర్థిక కార్యదర్శి గిరిబాబు, ఉపాధ్యాయులు వేణుగోపాల్, సోమ శేఖర్, ఉపాధ్యాయిని జబ్రిన్ పాల్గొన్నారు.

**బంగారుపాళ్యం:** ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాడే సంఘం యుటిఎఫ్ అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సరిత అన్నారు. మండల కేంద్రంలో యుటిఎఫ్ జెండాను ఆ సంఘం మండల గౌరవ అధ్యక్షులు మొగిలయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, కోశాధికారి బాలాజీ, రైతు సంఘ జిల్లా కార్యదర్శి శంకరన్ పాల్గొన్నారు.

## అన్నమయ్య

సమరశీల పోరాటాల ద్వారానే రాజ్యాంగ పరిరక్షణ, రాజ్యాంగ పరిషత్ రక్షణతో సామాజిక న్యాయం సాధ్యమని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శివారెడ్డి పేర్కొన్నారు. ఆగష్టు 10న యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయచోటిలోని బంగ్లా సర్కిల్ వద్ద యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూనే, మరోవైపు పాఠశాలల పరిరక్షణకు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు, సమాజంతో కలిసి కృషి చేస్తున్న ఉద్యమ సంఘం యుటిఎఫ్ అన్నారు. 51 సంవత్సరాలలో యుటిఎఫ్ సాధించిన విజయాల గురించి వివరించారు. 1975లో వచ్చిన మూడవ పిఆర్‌సిలో ఎన్‌జిఓలతో సమానంగా ఉపాధ్యాయుల వేతనాలు సాధించడం మొదటి విజయమని చెప్పారు. 1979లో ఎన్జజిఓల కంటే అదనంగా వేతనాలు సాధించారన్నారు. 1986లో రీగ్రూపింగ్ స్కేల్స్ ద్వారా పదోన్నతి రాకపోయినా సర్వీసును బట్టి ఉద్యోగోన్నతి పేస్కేలు వచ్చేలా కృషి చేసింది యుటిఎఫ్ అన్నారు. భాషా పండితులకు గ్రేడ్ వన్ స్కేల్, మున్సిపల్, ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నేరుగా జీతాలు అందేలా చూడడం జరిగిందన్నారు. 1998లో ఉపాధ్యాయుల బదిలీలు కౌన్సెలింగ్ విధానం, అప్రెంటిస్ విధానం రద్దు చేయించడం, రెండు నోషనల్ ఇంక్రి మెంట్ల సాధన, ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయులకు రెండు గోషల్ ఇంక్రిమెంట్లు సాధించడం యుటిఎఫ్ ఘనత అన్నారు. విద్యార్థుల కోసం పదవ తరగతి టెస్ట్ పేపర్లు అనుభవజ్ఞులచే తయారు చేయించి అందుబాటు ధరలో అందించడమే కాకుండా అనేక సామాజిక ఉద్యమాలలో భాగస్వామిగా ఉందన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థల ఏర్పాటులో సహకారాన్ని అందించిందన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల యుటిఎఫ్ కార్యాలయాలను కోవిడ్ ఐసోలేషన్ సెంటర్లుగా మార్చి సామాజిక చైతన్యాన్ని చాటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్రారెడ్డి, రాయచోటి మండల అధ్యక్షుడు హాఫీజుల్లా, చిన్నమండెం మండల అధ్యక్షులు చంద్రశేఖర్రెడ్డి, రాయచోటి మండల సహాధ్యక్షుడు రెడ్డిబసవయ్య, మండల కార్యదర్శి రఫీక్ ఖాన్ పాల్గొన్నారు.

**పీలేరు:** ఎందరో మహానుభావుల త్యాగాల ప్రతిఫలం ఐక్య ఉపాధ్యాయ సంఘం (యుటిఎఫ్) అని ఆ సంఘ రాష్ట్ర నాయకులు సదాశివరెడ్డి తెలిపారు. పీలేరులో డివిజన్ స్థాయి యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు జి. రాధాకృష్ణ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సదాశివరెడ్డి మాట్లాడుతూ యుటిఎఫ్ అప్పారావు వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి, ఏవీఎస్ లాంటి గొప్ప నాయకుల త్యాగనిరతికి నిలువెత్తు సాక్ష్యమని, సంఘ పటిష్టతలో వారి సేవలు అమోఘమని కొనియాడారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతూ ప్రభుత్వం నుంచి వారికి అందాల్సిన అనేక హక్కులను సాధించి పెట్టిందని అన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన ఆర్థిక అంశాలను వెంటనే పరిష్కరిం చాలని, పిఆర్ సి అరియర్స్, పిఎఫ్, ఏపీజిఎల్వ లోన్లు, ఫైనల్ పేమెంట్స్ విడుదల చేయాలని, అలాగే రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని, 12వ పిఆర్‌సి కమిషన్ నియమించాలని, ఐఆర్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చంగా రెడ్డి, సుధాకర్, ఈశ్వర మహేంద్ర, వేణు గోపాల్, సీనియర్ నాయకులు చంగల్ రాయులు, రాధా కృష్ణ, నాన్నకే నాయక్, విజయ్ కుమార్, నారాయణ నాయుడు, రవికుమార్, దేవేందర్ రెడ్డి, అంజిరెడ్డి, పీరయ్య, వెంకటరమణారెడ్డి, వెంకటేష్, కరుణాకర్ రెడ్డి, వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

**రాజంపేట అర్బన్ :** పట్టణంలో యుటిఎఫ్ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ చంగల్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న అసంబద్ధ నిర్ణయాల వలన ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయలేక బోధనేతర పనులకు ఎక్కువ సమయం కేటాయించవలసి వస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు పిఆర్‌సి కమీషన్ వేయకుండా, మధ్యంతర భృతి ప్రకటించకుండా కాలయాపన చేయడం తగదని అన్నారు. వెంటనే పిఆర్‌సి కమీషన్ వేసి మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి. నాగేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి శివయ్య, సీనియర్ కార్యకర్తలు రమణయ్య, హరిప్రసాద్, పిఎస్ఎల్వి ప్రసాద్, సుబ్బరాయుడు, నరసింహా రావు, విశ్వనాథ్ పాల్గొన్నారు.

